ANN తెలుగు

Follow: @ANNTELUGU

18-02-2025

# మహా పత్రిక

మంగళవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 78 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




## ఐదేళ్లూ సీఎం రేవంత్‌రెడ్డే

రానున్న కేబినెట్‌లో బీసీలకు అవకాశం

టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టీకరణ

కేంద్రమంత్రి బండి సంజయ్‌పై ఘాటు వ్యాఖ్యలు

బీసీ రిజర్వేషన్ల బిల్లుపై ప్రధాని మోదీని ఒప్పించే దమ్ముందా అంటూ ప్రశ్న

వివరాలు 2లో

**టాప్ న్యూస్**

### హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్స్ కొట్టిన రష్మిక



- నేషనల్ క్రష్‌కి ఇక తిరుగులేదు
- బాలీవుడ్‌లో జెండా పాతినట్లే

03

### సీఎం పదవికి రేవంత్ రెడ్డి సమర్థుడు



- ప్రస్తుతం ఆ పదవి ఖాళీలేదు
- బండి సంజయ్ ఒక గాడి తప్పిన బండి.. ఆయన మాటలు.. పనులు అంతే
- టీపీసీసీ ప్రచార కమిటి చైర్మన్ మధుయాష్కీ

03

### కేంద్ర నూతన ఎన్నికల కమిషనర్ ఎంపిక



- ప్రధాని మోదీ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ భేటీ
- జ్ఞానేష్ కుమార్ వైపు మొగ్గు

03


మాకే పైసపైస కరువుంది

కేసీఆర్ గుడికట్టిస్తనని కూల్చిండు

కేసీఆర్ ఫామ్ చుట్టూ చిత్రవిచిత్రాలు

ప్రతిపక్షమైనా కేసీఆర్ ను కలుసుడు అంత ఈజీ కాదు

ఆయన చుట్టూ దుర్భేద్య కోట.. ప్రైవేట్ సైన్యం

వ్యవసాయం రూటు మార్చిన కేసీఆర్.. ఎఎన్ఎన్ - మహా గ్రౌండ్ రిపోర్ట్

డైలీ డ్రైవింగ్

ఏఎన్ఎన్ గ్రౌండ్ రిపోర్ట్ మహా REPORT

పూర్తి ఎపిసోడ్ కోసం బుధవారం రాత్రి 8 గంటలకు ఎఎన్ఎన్ ఛానల్ చూడండి

# వరదరాజుల గుడికి కవిత

## ఎఎన్ఎన్ - మహా ఎఫెక్ట్

**కేసీఆర్ కూలగొట్టించి పట్టించుకోవట్లేదని ఎఎన్ఎన్-మహాకు చెప్పిన స్థానికులు**

వైరల్‌గా మారిన కథనం..

గుడిలో ప్రత్యేక పూజలకు హాజరైన కవిత..

గుడి నిర్మాణానికి అండగా ఉంటామని ప్రకటన

హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

ANN-MAHAA EFFECT

ఎఎన్ఎన్- మహా కథనం గులాబీదళపతి కేసీఆర్ కుటుంబాన్ని కదిలించింది. కేసీఆర్ ఫామ్ హౌజ్ కు ఫీల్డ్ విజిట్ చేసిన ఎఎన్ఎన్ -మహా కు వరదరాజుల పురం గుడిని కేసీఆర్ కూలగొట్టించి కట్టివ్వలేదంటూ స్థానికులు వాపోయారు. తాము కేసీఆర్ సతీమణి శోభమ్మను కలిస్తే తమకై పైసపైస కరువుందంటూ చెప్పారని స్థానికులు చెప్పిన మాటలు రాష్ట్రవ్యాప్తంగా వైరల్ గా మారాయి. దీనిపై విస్తుపోయిన కేసీఆర్ ఫ్యామిలీ డ్యామేజ్ కంట్రోల్ పై దృష్టి పెట్టింది. కేసీఆర్ జన్మదినం రోజు వరదరాజులగుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలకు హాజరయ్యారు. కవిత స్వయంగా గుడికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు గుడి నిర్మాణానికి అండగా ఉంటామని ప్రకటించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- మహా, హైదరాబాద్

వివరాలు 2లో



## అమెరికా నుంచి మూడో విమానం

- అమృత్‌సర్‌కు 112 మంది భారతీయులు
- సంకెళ్ళతో బంధించి.. భారత్‌కు

వివరాలు 2లో



**కొత్త రేషన్ కార్డుల జారీకి**

# సీఎం రేవంత్ ఆదేశాలు

## అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వండి

### కోడ్ లేని జిల్లాల్లో వెంటనే ప్రారంభించండి

### కొత్త కార్డుల డిజైన్లు పరిశీలించిన సీఎం

**హైదరాబాద్, మహా:** రాష్ట్రమంతటా కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన అర్జీలు, కుల గణనతో పాటు గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు, మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులకు అవకాశమిచ్చినప్పటికీ, మీ సేవా కేంద్రాల

మిగతా 2లో

### రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండండి

- ప్రణాళిక ప్రకారం ప్రాజెక్టుల నుండి నీరు విడుదల చేయండి
- టెలిమెట్రీ అమలుకు కేఆర్ఎంబీకి లేఖ రాయండి
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం
- ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి

02

# మంత్రి సీతక్క నిబద్ధత

## అన్‌లైన్ గ్రీవెన్స్ సాక్ష్యం

### పంచాయతీరాజ్ శాఖలో అరుదైన ఆన్‌లైన్ ఇన్నోవేషన్

ప్రతి ఉద్యోగి సమస్యలు సమర్థంగా పరిష్కారానికి చర్యలు

మంత్రి సీతక్క కీలక నిర్ణయాలు



మంత్రి సీతక్కను కలిసి ఆహ్వానపత్రిక అందజేస్తున్న డీజీపీ జితేందర్

**హైదరాబాద్ మహా:** పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు మొట్టమొదటి సారి నిర్వహించిన అన్‌లైన్ గ్రివెన్స్ సమావేశం సోమవారం అనూహ్య స్పందనను పొందింది. ఈ సమావేశం ద్వారా ఉద్యోగులు తమ అనేక సర్వీస్ సమస్యలను మంత్రి, ఉన్నతాధికారుల వద్ద స్వేచ్ఛగా,

మిగతా 2లో



## సోషల్ మీడియాతో గట్టెక్కవచ్చునా?

బీఆర్ఎస్ సోషల్ మీడియా ముందు కాంగ్రెస్ పార్టీ వెలవెలబోతోంది.కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసా పథకం అమల్లోకి వచ్చింది. ఆలస్యంగా అమలు చేసినా,ఒకవేళ ఇదే కేసీఆర్ హయాంలో జరిగితే తెలంగాణ అంతటా భూమి దద్దరిల్లేలా ప్రచారకాండ జరిపేవారు. కాంగ్రెస్ పార్టీకి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇలాంటి 'టక్కు టమార గజ కర్ణ గోకర్ణ' విద్యలు తెలియవు.కనుక ఈ ప్రాపగాండ యుద్ధంలో సీఎం రేవంత్ వెనుకబడ్డారు.

సీనియర్ జర్నలిస్ట్ ఎస్కె జకీర్ విశ్లేషణ 4లో



## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

పెళ్లి వేడుకలో పూలదండలు మార్చుకున్న కేసీఆర్ దంపతులు

వివరాలు 3లో

# ఖమ్మం చరిత్రలో మరో నకిలీ ట్రేడింగ్ స్కాం

## ఖమ్మం జిల్లాలో 100 కోట్ల భారీ స్కాం

### రియల్ ఎస్టేట్ పేరుతో దొంగల ప్లాన్

మేటప్లస్ ప్యాకేజీలు, ట్రిప్‌ల పేరుతో పల్లె ప్రజలనే మోసం!

డబ్బులు అడిగితే రౌడీలు పబ్లిక్‌లో రహస్య బెదిరింపులు!

లబోదిబో మంటున్న బాధితులు... సైబర్ పోలీసులకు ఫిర్యాదు

**ఖమ్మం – మహా:** ఖమ్మం జిల్లాలో మరో సంచలనం! రియల్ ఎస్టేట్ పేరు మీద మోసం చేస్తున్న మేటప్లస్ సంస్థకు చెందిన ఇద్దరు వ్యక్తులు, జనం వంచించి, వాటి ద్వారా సుమారు 100 కోట్ల రూపాయలను మోసం చేశారు.

మిగతా 2లో






# వరదరాజుల గుడికి కవిత

## ఎఎన్ఎన్ - మహా ఎఫెక్ట్

ANN-MAHAA EFFECT

**కేసీఆర్ కూలగొట్టించి పట్టించుకోవట్లేదని ఎఎన్ఎన్-మహాకు చెప్పిన స్థానికులు**

వైరల్‌గా మారిన కథనం..

గుడిలో ప్రత్యేక పూజలకు హాజరైన కవిత..

గుడి నిర్మాణానికి అండగా ఉంటామని ప్రకటన

హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

ఎఎన్ఎన్- మహా కథనం గులాబీదళపతి కేసీఆర్ కుటుంబాన్ని కదిలించింది. కేసీఆర్ ఫామ్ హౌజ్ కు ఫీల్డ్ విజిట్ చేసిన ఎఎన్ఎన్ -మహా కు వరదరాజుల పురం గుడిని కేసీఆర్ కూలగొట్టించి కట్టివ్వలేదంటూ స్థానికులు వాపోయారు. తాము కేసీఆర్ సతీమణి శోభమ్మను కలిస్తే తమకై పైసపైస కరువుందంటూ చెప్పారని స్థానికులు చెప్పిన మాటలు రాష్ట్రవ్యాప్తంగా వైరల్ గా మారాయి. దీనిపై విస్తుపోయిన కేసీఆర్ ఫ్యామిలీ డ్యామేజ్ కంట్రోల్ పై దృష్టి పెట్టింది. కేసీఆర్ జన్మదినం రోజు వరదరాజులగుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలకు హాజరయ్యారు. కవిత స్వయంగా గుడికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్మించడంతో పాటు గుడి నిర్మాణానికి అండగా ఉంటామని ప్రకటించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- మహా, హైదరాబాద్

## కవిత ముందడుగు

సోమవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మర్కుక్ మండలం వరదరాజపూర్ గ్రామంలోని వరదరాజుల ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఫామ్ హౌస్ కి పరిమితమయ్యారని, ఎంఎల్ఏ గా గెలిపించిన గజ్వేల్ నియోజకవర్గ జనాల గోసలు పట్టనట్టు పూర్తిగా మరిచిపోయి, దూరంగా ఉంటూ అసెంబ్లీకి రాకుండా ఫామ్ హౌస్ పరిపాలన సాగిస్తున్నారని, అసెంబ్లీ ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని, ప్రతిపక్షంలో ఉంచినా ప్రజలను కలవడం లేదని, తాత ముత్తాతల కాలం నాటి వరదరాజుల గుడిని కూలగొట్టి పాపం మూటగట్టుకున్నారని ఎర్రవల్లి ఫామ్ హౌస్ చుట్టుపక్కల గ్రామాల జనాలు ఎఎన్ ఎన్ నర్సయ్య తాతకు, మహా ప్రతినిధికి గోడు వెళ్ళబోసుకున్నారు. వరదరాజుల గుడిని కట్టిస్తామని ఎలక్షన్ల ముందు అన్నారు కదా అని కెసిఆర్ ను అడిగితే కేసీఆర్ సతీమణి శోభమ్మ.. మాకే పైసా పైసా లేక గోసబడుతున్నాము అని చెప్పిందని స్థానికులు చెప్పడం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఇది ఎఎన్ఎన్ లో ప్రసారమై, మహా పత్రికలో ప్రచురితమై వైరల్ గా మారడంతో కేసీఆర్ తనయ కల్వకుంట్ల కవిత స్థానికుల అసంతృప్తి నివారణకు నడుంబిగించినట్లు స్పష్టమవుతోంది. సోమవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మర్కుక్ మండలం వరదరాజపూర్ గ్రామంలోని వరదరాజుల ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరదరాజపురం గుడిలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం, గుడి నిర్మాణానికి ముందడుగు వేస్తాం అని ప్రకటించడం పట్ల ఆ గ్రామస్తులు ఎఎన్ఎన్ -మహా కు ధన్యవాదాలు తెలిపారు. ఎర్రవల్లి గ్రామంలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా గ్రామస్తులు నిర్వహిస్తున్న సుదర్శన యాగం, ఆయుష్ హోమం లో కూడా కవిత పాల్గొన్నారు.



## ఐదేళ్లూ సీఎం రేవంత్‌రెడ్డే



**మహా, హైదరాబాద్:** టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో సీఎంగా ఐదేళ్లూ రేవంత్‌రెడ్డే ఉంటారని, ఇందులో ఇసుమంత కూడా అనుమానం అవసరం లేదన్నారు. త్వరలో జరిగే కేబినెట్ విస్తరణలో బీసీలకు అవకాశం ఉంటుందని టీపీసీసీ చీఫ్ వెల్లడించారు. సోమవారం గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి ఏదో ఒక రోజు కాంగ్రెస్ నుంచి ఒక బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి కూడా అవుతారన్నారు. అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో రాజకీయాలు సైతం బీసీల చుట్టే తిరుగుతాయని వివరించారు.

**బండ్ సంజయ్‌కు సవాల్..**

కేంద్రమంత్రి బండి సంజయ్‌కు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు తెస్తామని.. ఈ బిల్లును 9వ షెడ్యూల్లో పెట్టించే దమ్ముందా? అని సంజయ్‌ను ప్రశ్నించారు. "బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీని ఒప్పించే దమ్ముందా.. బండి సంజయ్? దేశవ్యాప్త కులగణనకు మోదీని అడిగే సత్తా ఉందా? దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా భవిష్యత్తు బీసీలదే. భాజపా, భారాసలు బీసీ నేతను సీఎంని చేయగలరా? బీసీ నేతను సీఎం చేసే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉంది అని అన్నారు. అదే సమయంలో కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ .. ముస్లింలకు వ్యతిరేకంగా మాట్లాడటం కరెక్టా అని ప్రశ్నించారు. అలా మాట్లాడటం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని అన్నారు

## ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో కార్యకర్తలకు అభివాదం చేసిన కేసీఆర్



**గజ్వేల్, మహా:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్ కు అభిమానులు, పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో పాలు పలువురు కీలక నేతలు కేసీఆర్ ను కలిసి బర్త్ డే విషెస్ చెప్పారు. భారీగా తరలివచ్చిన అభిమానులకు కేసీఆర్ ఫామ్ హౌస్ బాల్కనీ నుంచి అభివాదం తెలిపారు. కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ గా బర్త్ డే విషెస్ చెప్పారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్, మంత్రి నారా లోకేష్ కేసీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.



## కొత్త రేషన్ కార్డుల జారీకి

# సీఎం రేవంత్ ఆదేశాలు

(మొదటిపేజీ తరువాయి)

వద్ద రేషన్ కార్డులకు ఎందుకు రద్దీ ఉంటుందని సీఎం ఆరా తీశారు. దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ మళ్లీ చేస్తున్నాయని, అందుకే రద్దీ ఉంటుందని అధికారులు వివరణ ఇచ్చారు. వెంటనే కార్డులు జారీ చేస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని, ఆలస్యం చేయకుండా వెంటనే కొత్త కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే కార్డుల కోసం దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

**డిజైన్ల పరిశీలన**

రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో ముందుగా కార్డులను జారీ చేయాలని చెప్పారు. కోడ్ ముగిసిన తర్వాత అన్ని జిల్లాల్లో కొత్త కార్డులు ఇవ్వాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం తయారు చేసిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పరిశీలించారు.

## ఇసుక అక్రమరవాణాపై ఉక్కుపాదం

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇసుక రీచ్‌లను తనిఖీలు చేయాలని కలెక్టర్లు, ఎస్పీలను సీఎం మరోసారి ఆదేశించారు. ఓవర్‌లోడ్, అక్రమ రవాణపై విజిలెన్స్ దాడులు చేయాలని స్పష్టం చేశారు. ఇసుక అక్రమార్కులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఇసుక అక్రమ రవాణపై ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించి పలు ఆదేశాలు ఇచ్చారు. ఇసుక బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణకు అడ్డుకట్ట వేసే బాధ్యత జిల్లాల్లో కలెక్టర్లు, ఎస్పీలకు హైదరాబాద్ పరిసరాల్లో హైడ్రాకు అప్పగించారు. ఇసుక రీచ్‌ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలని కూడా ఆదేశించారు. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ తో పాటు ఎంట్రీ, ఎగ్జిట్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. రవాణకు సంబంధించి రిజిస్టర్డ్ లారీలను ఎంప్యానెల్ చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఇసుక అక్రమ రవాణ జోరుగా సాగుతున్నాయన్న ప్రచారంతో తాజాగా ముఖ్యమంత్రి ఇవాళ మరోసారి ఆదేశించారు.

**గనులు ఖనిజాభివృద్ధిపై సమీక్ష**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో ఇసుక రవాణా, తవ్వకాల అంశంపై ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ నెల 10న గనులు ఖనిజాభివృద్ధిపై సమీక్షించిన సీఎం అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేసే బాధ్యతను కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలని వెల్లడించారు.

## రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండండి

**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, పంటలకు సాగు నీటి విడుదలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎండలు పెరిగిన కొద్దీ తలెత్తే గడ్డు పరిస్థితులను ముందస్తు అంచనా వేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులను అప్రమత్తం చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని, వాటికి అనుగుణంగా పరిష్కార మార్గాలు అనుసరించాలని ఆదేశించారు. రైతులు ఇబ్బంది పడకుండా, పంటలు ఎండిపోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీతో పాటు ప్రధాన ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు, నీటి వినియోగం వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, రాష్ట్రమంతటా అన్ని ప్రాంతాల్లో సాగు తాగు నీరు. విద్యుత్తు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని సీఎం అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగు నీరు, సాగునీటిని అందించేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని సీఎం ఆదేశించారు. వెంటనే సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని జిల్లాల వారీగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని చెప్పారు. నాగార్జున సాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టు పంటలు, నీటి విడుదల పై ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్ల తో వెంటనే సమీక్ష లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రాజెక్టులు, కాల్వలు, ఆయకట్టులో పంటలు, నీటి విడుదల తీరును కలెక్టర్ల స్వయంగా పరిశీలించాలని సూచించారు. నిర్ణీత ఎజెండాను ఖరారు చేసుకొని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి సీఎస్ శాంతికుమారిని ఆదేశించారు.

**టెలిమెట్రీ అమలుకు కేఆర్ఎంబీకి లేఖ**

టెలీ మెట్రీ విధానం అమలుకు అవసరమైన నిధులన్నీ ముందుగా మన ప్రభుత్వమే చెల్లిస్తుందని, వెంటనే టెలీమెట్రీ అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని సీఎం ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను ఆదేశించారు. నీటి వాటాల పంపిణీ, నీటి వాటాల వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జల సంఘంపైనే ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నిర్ణీత వాటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఏపీ ఏకపక్షంగా నీటిని తరలించే విషయంపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## రాహుల్ ను బీజేపీ నేతలు ఎందుకు టార్గెట్ చేస్తున్నారు?

### కులగణన దేశవ్యాప్తంగా చేయమన్నందుకా?

విద్వేష విధ్వంసమే బీజేపీ విధానం

బండి వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఫైర్

అంతరాలు లేని సమాజమే రాహుల్ గాంధీ లక్ష్యం



**హైదరాబాద్, మహా:** కులగణన అంశాన్ని పక్కదారి పట్టించేందుకు రాహుల్ గాంధీని బీజేపీ నేతలు టార్గెట్ చేస్తున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ అభిమతమని స్పష్టం చేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలని రాహుల్ గాంధీ కులగణన కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా బీసీ కులగణన కోసం పట్టుబడుతున్నారన్నారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. 30 సంవత్సరాలుగా ఎలాంటి మంత్రి పదవుల్లో లేకుండా దేశం కోసం పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. అందుకే గ్రామ స్థాయి నుంచి ప్రధాని వరకు రాహుల్ గాంధీని టార్గెట్ చేస్తూ కించపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. విద్వేష, విధ్వంసమే బీజేపీ విధానమని వ్యాఖ్యలు చేశారు. ప్రేమ, శాంతి, సమానత్వం కోసం రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని చెప్పారు.

**అంతరాలు లేని సమాజమే రాహుల్ లక్ష్యం**

అదాని ఆస్తుల పెంపకం కోసం రాహుల్ పనిచేయటం లేదని సీతక్క తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అంతరాలు లేని సమాజమే రాహుల్ గాంధీ లక్ష్యమని స్పష్టం చేశారు. బీజేపీ విద్వేష రాజకీయాలతో సమాజం వెనుకబాటుకు లోనవుతోందన్నారు. తొలి ప్రధాని నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు చేపట్టిన సంస్కరణలే ఈరోజు దేశాన్ని నిలబెడుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ మీద ప్రమాణం చేసి కేంద్ర మంత్రి అయిన బండి సంజయ్ నిర్దేశ ప్రసంగాలు చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారన్నారు. అణగారిన వర్గాలు, పేద ప్రజలంటే బీజేపీకి పట్టదని.. ప్రజలంతా బీజేపీ నైజాన్ని గ్రహించాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## బీజేపీది విద్వేష విధ్వంస రాజకీయం

బీజేపీ విద్వేష విధ్వంసాలు కావాలో.. కాంగ్రెస్ శాంతి, సమానత్వం, అభివృద్ధి కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. కుల గణన అంశాన్ని డైవర్ట్ చేయడం కోసమే రాహుల్ మతంపై చర్చ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా దేశం కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం బీజేపీ చేసింది ఏమీ లేదన్నారు. విభజన రాజకీయాలతో పదవులు పొందటం బీజేపీ నేతల నైజమని వ్యాఖ్యలు చేశారు. రాహుల్ పదవుల కోసం పాకులాడే మనిషి కాదన్నారు. త్యాగాల వారసత్వంతో సమాజ అభివృద్ధి కోసం, సమసమాజ లక్ష్యం కోసం రాహుల్ పోరాటం చేస్తున్నారని వెల్లడించారు.

# ఖమ్మం చరిత్రలో మరో నకిలీ ట్రేడింగ్ స్కాం

(మొదటిపేజీ తరువాయి)

"మీ పెట్టుబడులు డబుల్ అవుతాయి, గోవా, దుబాయ్ ట్రిప్‌లు ఉచితంగా!" అనే మాటలతో ప్రజలను ఆకర్షించిన ఈ మోసగాళ్లు చివరకు, వాటిని కేవలం నకిలీ ఆఫర్లతో మోసం చేసారు. రౌడీల బెదిరింపులు, మోసం దారితీసే హననాలు వీటికి జతగా సాగినవి. ఈ సంఘటనపై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు.

**పెట్టుబడుల ఆశ: బాధితుల నిరాశ**

మేటప్లస్" పేరిట ఖమ్మంలో ప్రారంభించిన ఈ కార్యాలయాలు, ప్రారంభంలో మితివృత్తిగా పరిగణించబడిన పెట్టుబడులకు ఆశలను తీసుకొచ్చాయి. ప్రారంభంలో మంచి ప్రచారం మరియు ఆకర్షణీయమైన ఆఫర్లు, 1% ప్రాఫిట్ ఆఫర్‌తో యువతను ఆకర్షించాయి. కానీ, వారు ఎటువంటి మార్పు లేకుండా తమ డబ్బును మాయ చేసి, హామీలు ఎటువంటి స్థాయిలో నిలబెట్టలేదు.

**ట్రిప్పుల పేరుతో మరిన్ని మోసాలు**

మోసగాళ్లు వారి ప్రలోభానికి పడి, ట్రిప్పుల ద్వారా మరింతగా పెట్టుబడులు సాధించాలని సూచించారు. మొదట, గోవా ట్రిప్ ప్యాకేజీతో 3 లక్షలు వసూలు చేశారు, ఆ తర్వాత దుబాయ్ ట్రిప్ ప్యాకేజీతో 5 లక్షలు తీసుకున్నారు. కానీ, ఈ ఆఫర్లు కూడా కేవలం మోసాలే కావడం నిరూపించబడింది, వాటి ఎటువంటి ప్రయోజనాలు లేదా ప్రయాణాలు ఉండలేదు.

**రౌడీల బెదిరింపులు: బాధితులకు భయం**

మోసానికి గురైన బాధితులు తమ డబ్బు తిరిగి



పొందడానికి ప్రయత్నించినప్పుడు, మోసగాళ్లు వారిని బెదిరించేందుకు రౌడీలను ఉపయోగించారు. వారి ఆస్తులను తీసుకోవడంపై మాట్లాడితే, రౌడీలు వాళ్లను బెదిరించారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, మోసగాళ్ల పట్ల మరింత కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుకుంటున్నారు.

**సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు: న్యాయ పోరాటం**

ఈ మోసం తర్వాత, బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. సైబర్ క్రైమ్ పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి, వారి వ్యవహారాలను విచారిస్తున్నారు. బాధితులు తమ డబ్బును తిరిగి పొందడానికి పోరాటం చేస్తున్నారు. న్యాయం కోసం వారు తప్పకుండా చివరి వరకు పోరాడుతామని ఆశిస్తున్నారు.

**సంఘటనపై న్యాయ పోరాటం: బాధితుల పట్టుదల**

ప్రస్తుతం, బాధితులు తమ డబ్బు తిరిగి పొందడానికి తీవ్రంగా పోరాడుతున్నారు. మోసపోయిన వారి తీరును సమగ్రంగా పరిశీలించి, వారి హక్కులను సాధించేందుకు వారు పోరాడిపోతున్నారు. వారికి రక్షణ కల్పించి, న్యాయం చేసేందుకు ప్రభుత్వం, పోలీసులు తమ వంతు సహాయాన్ని అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**"మేటప్లస్" స్కామ్ రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ**

"మేటప్లస్" అనే నకిలీ రియల్ ఎస్టేట్ స్కామ్ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. ఖమ్మం జిల్లాలో ప్రారంభమైన ఈ మోసం, తరువాత మరెన్నో ప్రాంతాలలో కూడా పాకింది. ఈ స్కామ్ లో నకిలీ ఆఫర్లు, పెట్టుబడుల వాగ్దానాలు, ట్రిప్పులు వంటి పథకాలతో ప్రజలను బంధించి, పెద్ద మొత్తంలో డబ్బులు పీకేందుకు ప్రయత్నించారు. ఈ స్కామ్ రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో జనం మోసపోయారు. హైదరాబాద్ - ఖమ్మం తరువాత, ఈ స్కామ్ హైదరాబాద్ నగరంలో కూడా విస్తరించింది. రియల్ ఎస్టేట్ పేరిట పెట్టుబడులకు ప్రలోభపెట్టి, నగర ప్రజల నుంచి భారీగా డబ్బులు తీసుకున్నారు. నకిలీ ట్రిప్పులు కూడా హైదరాబాద్ ప్రజలను ఆకర్షించాయి. మహబూబ్ నగర్ , కరీంనగర్ , మిరియలగూడ, కొత్తగూడెం, పాల్వంచ లతోపాటు కర్ణాటకలోని బెంగళూరు నగరంలో కూడా ఈ స్కామ్ విస్తరించి, ప్రజలు మోసపోయారు. నకిలీ వ్యాపారాలు, పెట్టుబడుల వాగ్దానాలు, ట్రిప్పుల ఆఫర్లతో డబ్బులు మోసపోయారు. మరెన్నో ప్రాంతాలలో పాకి, పెద్ద మొత్తంలో ఆర్థిక నష్టాన్ని కలిగించింది.

**"మేటప్లస్" స్కామ్‌లో మోసం చేసినవారు.**

ఈ భారీ స్కామ్‌లో మోసం చేసినవారు ఖమ్మం నగరానికి చెందిన ఇద్దరు వ్యక్తులు. వారు రియల్ ఎస్టేట్ పేరుతో ప్రారంభించిన వ్యాపారంతో ప్రజలను మోసం చేశారు. మొదట్లో వారు పెట్టుబడులకు భారీ ప్రయోజనాలు, "20 రోజుల్లో డబుల్" అనే ప్రలోభాలతో బాధితులను ఆకర్షించారు. వారి ఆఫీసులు, నకిలీ ట్రిప్పులు, అలాగే ఫలానా రకాల పెట్టుబడుల వాగ్దానాలు చేస్తూ ప్రజలను భ్రమలోకి నెట్టారు.

# మంత్రి సీతక్క నిబద్ధత

(మొదటిపేజీ తరువాయి)

నేరుగా ప్రత్యక్షంగా తెలియజేసుకున్నారు. 2 గంటలపాటు ఈ సమావేశం సాగింది. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎంపీడీవోలు, డీపీవోలు, ఇంజనీర్లు, డీఆర్డీఓలు, ఇతర అధికారులు తమ సమస్యలను పలకరించారు. ఈ కార్యక్రమం ఉద్యోగుల బాధలను అర్థం చేసుకునే దిశగా కీలకమైన దశను చూపించింది.

**ఆన్‌లైన్ గ్రీవెన్స్‌లో పాల్గొన్న సీతక్క.**

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, సెక్రటరీ లోకేష్ కుమార్, డైరెక్టర్ సృజన, ఎస్సీలు కృపాకర్ రెడ్డి, కనకరత్నం వంటి ఉన్నతాధికారులు అత్యంత శ్రద్ధతో ఉద్యోగుల సమస్యలను విన్నారు. ఈ సమావేశంలో పరిష్కరించాల్సిన ప్రధాన అంశాలుగా ప్రధానంగా ప్రమోషన్లు, బదిలీలు, జీవో 317 రద్దు, ఆఫీస్ వ్యయాల కేటాయింపు, పెంపు, అడహక్ ప్రమోషన్లు, ఈజీఎస్ సిబ్బందికి ఈపీఎస్, పీఆర్సీ పెండింగ్, మ్యూచువల్ ట్రాన్స్ ఫర్లు, ఏసీపీ ట్రాప్ కేసులు, జూనియర్ అసిస్టెంట్లుగా గుర్తింపును కోరిన రికార్డు అసిస్టెంట్లు, గ్రేడ్ పంచాయతీ సెక్రటరీలకు గెజిటెడ్ హోదా, ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ, స్పౌజ్ బదిలీలు, వెహికల్ సదుపాయం, ఎంపీడీవోలు పాత స్థానాలకు పంపాలనుకోవడం, పోస్టింగ్ సమస్యలు వంటి అనేక అంశాలు చర్చకు వచ్చాయి.

**ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ఉన్నతాధికారుల హామీ**

ఉద్యోగుల సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రి సీతక్క, "మీ సమస్యలను పరిష్కరించడానికి సచివాలయం చుట్టూ తిరక్కుండా, మీరు ఆన్‌లైన్‌లోనూ సమాధానాలు పొందవచ్చు. త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. ఆమె మాట్లాడుతూ, "కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాము, అయితే కొన్ని అంశాలు పై స్థాయికి నివేదించి, ఆవశ్యకమైన విధానాలు తీసుకోబడతాయి" అన్నారు. ఈ సమావేశంలో ఉన్నతాధికారులు, ముఖ్యంగా సెక్రటరీ లోకేష్ కుమార్, డైరెక్టర్ సృజన, "ఉద్యోగుల ఫైల్స్ వెంటనే క్లియర్ చేయాలి. తద్వారా ఉద్యోగుల ఫైళ్ళు పెండింగ్‌లో ఉండకుండా, సమయానికి నిర్ణయాలు తీసుకోవడం ముఖ్యం" అని చెప్పారు. "మీ సేవలను కొంత మంది సిబ్బంది అనాలోచితంగా ఉపయోగిస్తున్నారు. అలా చేయకుండా, మానవత్వంతో పనిచేయాలి" అని మంత్రి సూచించారు.

**మంత్రివర్గం అధికారులకు దిశా నిర్దేశం**

"ప్రజా ప్రభుత్వం అన్ని రకాలుగా ఉద్యోగుల పక్షాన ఉంటుంది. దయచేసి మీ కర్మలను మరింత జాగ్రత్తగా నిర్వహించండి. కొంత మంది అధికారులు వ్యవహారంలో విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. వారి వద్ద నుండి వ్యవహారశీలత తప్పితే కఠిన చర్యలు తీసుకోవాలి" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. అలాగే, "మీరు అభ్యర్థించిన అంశాలను మంత్రివర్గంతో చర్చించి తక్షణమే పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటాం" అని ఆమె తెలిపారు.

**ప్రయాణంలోనూ ఉద్యోగుల సమస్యలు విన్న మంత్రి సీతక్క**

గవర్నర్ పర్యటన కారణంగా ములుగులో ఉండగా కూడా, సీతక్క మంత్రి ఈ సమావేశానికి ఆన్లైన్ ద్వారా హాజరయ్యారు. "ప్రతి నిమిషం ప్రజల కోసమే నా పని" అని ఆమె అన్నారు. "మీరు నమ్మకంగా ఎదురుచూసినప్పుడు, ప్రభుత్వం ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తుంది. కాబట్టి, మీరు సచివాలయం చుట్టూ తిరక్కుండా, మీ సమస్యలు పరిష్కారం పొందడంలో సహాయం చేస్తాం" అని సీతక్క తెలిపారు. ఈ విధానంలో ఉద్యోగులు తమ సమస్యలను సమర్థంగా పరిష్కరించేందుకు కనీసం సచివాలయం చుట్టూ తిరక్కుండా కృషి చేస్తున్నందుకు సంతోషిస్తున్నారు. "మా సమస్యలు త్వరగా పరిష్కరించబడినందుకు మంత్రి సీతక్కకి ధన్యవాదాలు" అని ఉద్యోగులు తెలిపారు.



## సీఎం పదవికి రేవంత్ సమర్థుడు

### ప్రస్తుతం ఆ పదవి ఖాళీలేదు

- బండి సంజయ్ ఒక గాడి తప్పిన బండి
- ఆయన మాటలు.. పనులు అంతే
- టీపీసీసీ ప్రచార కమిటి చైర్మన్ మధుయాష్కీ

**హైదరాబాద్, మహా:** ప్రస్తుతం తెలంగాణలో సీఎం సీటు ఖాళీగా లేదని టీపీసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ అన్నారు. రేవంత్ రెడ్డి సమర్థవంతంగా పని చేస్తున్నారని ఆయన ఆదివారం చిట్ చాట్‌లో చెప్పుకొచ్చారు. తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే బీసీ నాయకుల అవసరం ఉందని చెప్పారు. బీసీలకు మేలు జరగాలంటే ప్రకటనలు కాదు.. పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఉత్తరాది రాష్ట్రాల్లో బీసీ సామాజిక వర్గానికి చెందని వారు ముఖ్యమంత్రులు అవుతుంటే.. తెలుగు రాష్ట్రాల్లో బీసీలు ఎందుకు సిఎంలు కావడం లేదో ఆలోచించాలన్నారు . బండి సంజయ్ ఒక గాడి తప్పిన బండి లాంటి వాడని, అందుకే బండి సంజయ్ మాటల తీరు గాడి తప్పిన్నట్లున్నాయని మధుయాస్కీ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ కులంపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు.

# అమెరికా నుంచి మూడో విమానం

### అమృత్‌సర్‌కు 112మంది భారతీయులు.. సంకెళ్ళతో బంధించి..భారత్‌కు

**మహా:** అమెరికా నుంచి అక్రమ వలసదారుల మూడో బృందం భారత్ చేరుకుంది. 112మందితో కూడిన సీ17 సైనిక విమానం ఆదివారం రాత్రి 10గంటల ప్రాంతంలో అమృత్‌సర్ విమానాశ్రయంలో లాండ్ అయింది. అమెరికా నుంచి భారత్‌కు తిరిగి వచ్చిన వారిలో 44మంది హర్యానా వాసులు కాగా గుజరాత్ 33, పంజాబ్ 31, ఇద్దరు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌కు చెందినవారు ఒక్కొక్కరు ఉన్నారు. వారిలో ఇద్దరు శిశువులు, 19మంది మహిళలు, 14మంది మైనర్లు ఉన్నారని అధికారులు తెలిపారు. అమెరికా తిప్పి పంపిన వారిని వారి స్వస్థలాలకు తరలించేందుకు ప్రభుత్వాలు ఏర్పాట్లు చేశాయి. ఈనెల 5నుంచి 10రోజుల వ్యవధిలో 3 విడతలుగా అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపింది. తొలి విడతలో 104మంది, రెండో విడతలో 116 మంది భారత్‌కు చేరుకున్నారు.

**బంధించి అమానవీయంగా..**

అక్రమ వలసదారుల విషయంలో మానవీయంగా వ్యవహరించాలని అమెరికా అధికారులకు చెప్పామని ఇటీవల విదేశీ వ్యవహారాల శాఖ చేసిన ప్రకటన ఆచరణలో అమలు కాలేదు. వీరిని కూడా అమెరికా అధికారులు సంకెళ్లు వేసే భారత్‌కు తీసుకొచ్చారు. తొలి విడతలో ఈ నెల 5న వచ్చిన భారతీయులకూ ఇదే తరహా అనుభవం ఎదురైంది. 'కాళ్లకు గొలుసులు వేశారు. సంకెళ్లతో చేతులను బంధించారు. ముగ్గురు మహిళలకు, ఇద్దరు చిన్నారులకు మాత్రం సంకెళ్లు వేయలేదు' అని పంజాబ్‌కు చెందిన దల్జీత్ సింగ్ తెలిపారు. అమృత్‌సర్‌లో దిగే ముందు బంధనాల నుంచి తమకు విముక్తి కల్పించారని చెప్పారు.



# హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్స్ కొట్టిన రష్మిక

### నేషనల్ క్రష్‌కి ఇక తిరుగులేదు
### బాలీవుడ్ లో జెండా పాతినట్లే

**మహా:** నేషనల్ క్రష్ రష్మిక మందన్నపట్టిందల్లా బంగారం అయిపోతోంది. ఎలాంటి సినిమా చేసినా బాక్సాఫీస్ దగ్గర సంచలన విజయం సాధిస్తోంది. ఆమె ప్లే చేసిన క్యారక్టర్ కు మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. లేటెస్టుగా 'ఛావా' మూవీతో మరో బ్లాక్ బస్టర్ సక్సెస్ రుచి చూసిన ఈ బ్యూటీ.. ఇండియన్ సినిమాలో ఇంతవరకూ ఏ హీరోయిన్ కు సాధ్యంకాని ఓ రేర్ ఫీట్ అందుకుంది. బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్, టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కిన సినిమా 'యానిమల్'. ఇందులో రష్మిక హీరోయిన్‌గా నటించింది. 2023 డిసెంబర్ లో వచ్చిన ఈ చిత్రం ఘన విజయం సాధించింది. ప్రపంచ వ్యాప్తంగా రూ.900 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఆ తర్వాత ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ కాంబోలో రూపొందిన 'పుష్ప 2: ది రూల్' చిత్రంలోనూ రష్మిక భాగమైంది. ఈ సినిమా ఏకంగా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసింది. రష్మిక డిసెంబర్ సెంటిమెంటును మరోసారి ప్రూవ్ చేసింది. ఇప్పుడు తాజాగా థియేటర్లలోకి వచ్చిన 'ఛావా' మూవీలో విక్కీ కౌశల్ కు జోడీగా నటించింది. ఇది కూడా బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతోంది. ఇలా రష్మిక మందన్న బ్యాక్ టూ బ్యాక్ మూడు భారీ సక్సెసులు సాధించింది. దీంతో భారతీయ చిత్ర పరిశ్రమలో ముగ్గురు పెద్ద హీరోలతో కలిసి వరుసగా మూడు అతిపెద్ద బ్లాక్ బస్టర్లను అందుకున్న ఏకైక హీరోయిన్ గా రష్మిక నిలిచింది. ఈ మూడు చిత్రాల్లోనూ కథలో చాలా ఇంపార్టెంట్ ఉన్న క్యారెక్టర్స్ లో నటించింది.



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### పెళ్లి వేడుకలో పూలదండలు మార్చుకున్న కేసీఆర్ దంపతులు



**హైదరాబాద్, మహా:** రాష్ట్రంతో పాటు ఇతర దేశాల్లోనూ కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఆనందోత్సాహాల నడుమ జరిగాయి. కేసీఆర్ 71వ పుట్టినరోజు సందర్భంగా 71 కిలోల భారీ కేక్‌ను కోశారు. మాజీ మంత్రులు, బీఆర్ఎస్ కీలక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా రాబోయే మూడున్నరేళ్లు పని చేద్దామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. అదే ఆయనకు మనమిచ్చే జన్మదిన కానుకని పేర్కొన్నారు. కేసీఆర్ పుట్టిన రోజు పురస్కరించుకుని హైదరాబాద్ నందినగర్‌లోని వీరాంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖైరతాబాద్ నియోకవర్గ ఇన్ ఛార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. నాంపల్లి దర్గాలో మాజీ హోంశాఖ మంత్రి మహమూద్‌అలీ ప్రార్థనలు చేశారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని చిత్తారమ్మ ఆలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌రావు అమ్మవారిని ప్రార్థించారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ పేరిట ప్రత్యేక పూజలు చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని పలు ఆలయాల్లోనూ గులాబీ శ్రేణులు పూజలు నిర్వహించారు. లండన్‌లో బీఆర్ఎస్ ఎన్నారై విభాగం ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ములుగు జిల్లా మల్లంపల్లి మండలం భాగ్యతండాలో కేసీఆర్ 71వ పుట్టినరోజు వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. వరంగల్ పోచమ్మమైదాన్ కూడలిలో 40 అడుగుల కేసీఆర్ భారీ కటౌట్‌కు పాలతో అభిషేకం చేశారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కస్నా తండాలో మిర్చి కల్లంలో కేసీఆర్ పుట్టిన రోజును రైతులు వినూత్నంగా జరుపుకున్నారు. ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రైతులతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

**దండలు మార్చుకున్న కేసీఆర్ దంపతులు**

వివాహ విందుకు వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అపురూప వేడుకను కానుకగా ఇచ్చారు పెళ్లివారు. సిద్దిపేట జిల్లా పాములపర్తిలో ఓ వివాహ విందు వేడుక జరిగింది. సతీమణి శోభతో కలిసి కేసీఆర్ అతిథిగా వెళ్లి వధూవరులను ఆశీర్వదించారు. కేసీఆర్ పుట్టినరోజు కావడంతో పరిణయ వేదిక వద్దే అప్పటికప్పుడు వేడుకకు ఏర్పాట్లు చేశారు. అతిథుల శుభాకాంక్షల మధ్య కేసీఆర్ దంపతులు ఒకరికొకరు ఉంగరాలు, పూలదండలు మార్చుకున్నారు.

# కులగణన.. గేమ్ ఛేంజర్

- సర్వే చేసినందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి అభినందనలు
- బీసీల సంక్షేమంపై కేంద్రానికి చిత్తశుద్ధి లేదు
- అందుకే కులగణ ఇష్టం లేదు
- ఏఐసీసీ ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు అజయ్ సింగ్ యాదవ్

**మహా, హైదరాబాద్:** 'కులగణన సొసైటీలో ఒక గేమ్ ఛేంజర్.. సర్వే పకడ్బందీగా చేపట్టినందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి అభినందనలు' అని ఏఐసీసీ ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు అజయ్ సింగ్ యాదవ్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కులగణన అనేది మతం, కులం పేరుతో చేసేది కాదని, జనాభా ఎంత ఉంది? ఎవరు ఎంత మంది ఉన్నారు? అని తెలుసుకోవడానికి చేసేదన్నారు. అలాగే సంక్షేమ ఫలాలు, సామాజిక న్యాయం దక్కేందుకేనని అన్నారు. కులగణన అనేది సొసైటీ లో ఒక సిటీ స్కాన్ లాంటిదన్నారు. ఎవరు నిజంగా వెనుకబడిన వారు ఉన్నారు? ఆర్థికంగా, విద్య, ఉపాధి పరంగా అన్ని తెలుసుకోవడానికి సర్వే ఉపయోగపడుతుందన్నారు. నిజమైన వీకర్ సెక్షన్ కి ప్రభుత్వం సహాయం చేయాలి అంటే కులగణన అనేది ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. కులగణన చేయడం బీజేపీకి ఇష్టం లేదు.. కులగణన చేయడం బీజేపీకి ఇష్టం లేదని అజయ్ సింగ్ యాదవ్ అన్నారు. ఆర్ఎస్ఎస్ మూలాలు ఉన్న బీజేపీకి సైతం రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థలను నమ్మదని, ఆచరించదని అన్నారు. ప్రతిపక్ష నాయకుల పై తప్పుడు కేసులతో ఈడీ, సీబీఐ, ఇన్‌కం ట్యాక్స్ పేరుతో దాడులు చేయిస్తున్నారని అజయ్ సింగ్ మండిపడ్డారు. అదే బీజేపీ లో చేరిన వారిని మాత్రం గోదావరి లో స్నానం చేయించి మంచి వాళ్ళు అంటున్నారని ఆరోపించారు. మహారాష్ట్ర లో లోక్ సభ ఎన్నికలకు, అసెంబ్లీ ఎన్నికలకు మధ్య 70 లక్షల ఓట్లు పెరగడం కుట్ర కోణమేనన్నారు. హర్యానా రాష్ట్రంలోనూ అలాగే జరిగిందని అన్నారు. అందుకే 'బ్యాన్ ఈవీఎం' అనే నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకుందని వివరించారు. న్యాయస్థానంలో 90 శాతం అప్పర్ క్యాస్ట్ జడ్జిలే ఉన్నారన్నారు. ఇందులో ఓబీసీలు 70కిపైగా ఉన్నారని, ఎస్టీ 16, ఎస్సీ 20 మంది మాత్రమే ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ అంటే సెక్యూలర్ పార్టీ అన్ని కులాలను, మతాలను గౌరవించేదని అన్నారు.

## కేంద్ర నూతన ఎన్నికల కమిషనర్ ఎంపిక

- ప్రధాని మోదీ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ భేటీ
- జ్ఞానేష్ కుమార్ వైపు మొగ్గు

**మహా:** ప్రస్తుతం కేంద్ర ప్రధాని ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పదవీకాలం ఫిబ్రవరి 18న ముగియనుండటంతో కొత్త సీఈసీ ఎంపికపై ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీ సోమవారం భేటీ అయ్యింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లు సభ్యులుగా ఉన్న ఈ కమిటీ తదుపరి సీఈసీ పేరును ఎంపిక చేసి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సిఫార్సు చేసింది. మొత్తం 480 మంది పేర్లను పరిశీలించిన తర్వాత సీనియర్ ఐఏఎస్ అధికారి జ్ఞానేష్ కుమార్ సహా ఐదుగురు పేర్లను వడపోసినట్టు ఉన్నట్టు తెలుస్తోంది. దాదాపు జ్ఞానేష్ కుమార్ పేరు ఖరారయినట్టు తెలుస్తోంది. 1998 బ్యాచ్ కేరళ క్యాడర్ ఐఏఎస్ అధికారి అయిన కుమార్.. ప్రస్తుతం రాజీవ్ కుమార్ సీఈసీగా ఉన్న కమిటిలోని ఉన్న ఇద్దరు ఎన్నికల కమిషనర్లలో సీనియర్. ఉత్తరాఖండ్ క్యాడర్‌కు చెందిన సుఖ్‌బిర్ సింగ్ సంధు మరో కమిషనర్‌గా ఉన్నారు. ఎన్నికల కమిషనర్ పదవి చేపట్టడానికి ముందు కేంద్ర హోం శాఖలో విధులు నిర్వర్తించారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370 రద్దు ముసాయిదా బిల్లు రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు.

# ఢిల్లీ పీఠంపై మహిళకు ఛాన్స్

### సీఎం అభ్యర్థిపై వీడని ఉత్కంఠ

- ఫిబ్రవరి 20న ప్రమాణ స్వీకారం
- రేసులో మహిళా నేత రేఖాగుప్తా

**ఢిల్లీ, మహా:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు సన్నాహాలను ముమ్మరం చేయనుంది. ఢిల్లీ కొత్త సీఎం ప్రమాణం ఈనెల 20న ఉంటుందని బీజేపీ వర్గాలు తెలిపాయి. పార్టీ నేతను ఎన్నుకునేందుకు ఈనెల 19న బీజేపీ శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్టీ జాతీయ కార్యదర్శుల సమక్షంలో శాసనసభాపక్ష సమావేశాన్ని సోమవారమే నిర్వహించాలని తొలుత భావించినా తర్వాత వాయిదావేశారు. మరోవైపు ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ఎంపికపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. సీఎం రేసులో పలువురి పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ మాజీ సీఎం కేజ్రీవాల్‌పై విజయం సాధించిన పర్వేశ్‌వర్మ ముందంజలో ఉన్నట్లు మొదటినుండీ ప్రచారం జరుగుతోంది. రెండున్నర దశాబ్దాల తర్వాత ఢిల్లీలో అధికారం చేపడుతున్న నేపథ్యంలో రామ్‌లీలా మైదానంలో ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు కాషాయ దళం సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రధాని మోదీ, బీజేపీ అగ్రనేతలు, పారిశ్రామికవేత్తలు, సినీ తారలు, క్రికెటర్లు, సాధువులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిసింది.

## మహిళా సీఎంపై ప్రచారం

నిన్నామొన్నటిదాకా ఢిల్లీ ముఖ్యమంత్రిగా న్యూఢిల్లీ నియోజకవర్గంలో కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మ పేరు ప్రముఖంగా వినిపించింది. ఢిల్లీ సీఎం ఆయనేనంటూ ప్రచారం జరిగింది. కానీ సోమవారం అంచనాలన్నీ తారుమారయ్యాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి రేసు నుంచి పర్వేష్ వర్మ తప్పుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో ఏ రాష్ట్రంలోనూ బీజేపీ మహిళా ముఖ్యమంత్రులు లేరు. ఈ నేపథ్యంలో ఢిల్లీ పీఠంపై



మహిళకు ఛాన్స్ ఇవ్వాలని బీజేపీ హైకమాండ్ భావిస్తోంది. అంతేకాకుండా మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో మాదిరిగా ఢిల్లీలో కూడా తొలిసారి ఎన్నికైన అభ్యర్థినే ముఖ్యమంత్రి సీటులో కూర్చోబెట్టాలని హైకమాండ్ ఆలోచన చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. దీంతో దాదాపుగా పర్వేష్ వర్మ ముఖ్యమంత్రి రేసు నుంచి తప్పుకున్నట్లేనని వార్తలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఆయన మద్దతుదారుల్లో ఆశలపై నీడలు కమ్ముకున్నట్లు సమాచారం. ప్రముఖంగా ముఖ్యమంత్రి రేసులో రేఖ గుప్తా పేరు వినిపిస్తోంది. మహిళకు ఛాన్స్ ఇస్తే గనుక ఈమెను ఎంపిక చేయొచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. ఈమె జాతీయ కార్యదర్శిగా కూడా పనిచేశారు. అలాగే బీజేవైఎం ఢిల్లీ యూనిట్ కార్యదర్శిగా ఉండటంతో పాటు కౌన్సిలర్‌గా, ఢిల్లీ బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా కూడా ఉన్నారు. ఇవన్నీ ఆమెకు కలిసొచ్చే అంశాలుగా కనబడుతున్నాయి. అలాగే జేపీ నడ్డా, ధర్మేంద్ర ప్రధాన్‌లకు అత్యంత సన్నిహితుడిగా పేరొందిన ఆశిష్ సూద్, అలాగే శిఖా రాయ్ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. మొత్తానికి ఈ ఉత్కంఠకు తెరపడాలంటే మరికొన్ని గంటలు ఆగాల్సిందే.

EDITORIAL సంపాదకీయం

# సోషల్ మీడియాతో గట్టెక్కవచ్చునా?



**బీఆర్ఎస్ సోషల్ మీడియా ముందు కాంగ్రెస్ పార్టీ వెలవెలబోతోంది.కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసా పథకం అమల్లోకి వచ్చింది.ఆలస్యంగా అమలు చేసినా,ఒకవేళ ఇదే కేసీఆర్ హయాంలో జరిగితే తెలంగాణ అంతటా భూమి దద్దరిల్లేలా ప్రచారకాండ జరిపేవారు.కాంగ్రెస్ పార్టీకి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇలాంటి 'టక్కు టమార గజ కర్ణ గోకర్ణ' విద్యలు తెలియవు.కనుక ఈ ప్రాపగాండ యుద్ధంలో సీఎం రేవంత్ వెనుకబడ్డారు.**

''తెలంగాణ ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.రేవంత్ రెడ్డి అనుకోకుండా ముఖ్యమంత్రి అయ్యారు'' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫిబ్రవరి 11 న అన్నారు.ఆయన ఇదివరకు ఇదే తరహాలో చాలా సార్లు మాట్లాడారు.మాట్లాడుతూనే ఉన్నారు.''రేవంత్ రెడ్డికి రోషం లేదు.కాబట్టే ఆయన అన్నీ దులుపుకొని తిరుగుతున్నాడు''అని రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అవహేళన చేశారు.''కాంగ్రెస్ చేతిలో మోస పోయామని ప్రతి వర్గమూ అనుకుంటోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేకపోతే ఎంతో నష్టపోయామన్న భావన తెలంగాణ ప్రజల్లో ఉన్నది'' అని తారక రామారావు సూత్రీకరించారు. తెలంగాణలోని ప్రతి వర్గాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే అవకాశం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వస్తుందన్నారు.

''కాంగ్రెస్ పార్టీ హనీమూన్ టైం అయిపోయింది.కాంగ్రెస్ పార్టీ నాయకుల గల్లాలు పట్టి ప్రజలు కొట్టే రోజులు దగ్గరలోనే ఉంది'' అని కేటీఆర్ చెప్పారు. మంత్రులకు,ముఖ్యమంత్రికి మధ్య పొంతన లేదని రాష్ట్రం అధోగతి పాలైందని ఆయన విమర్శించారు. బీసీ సోదరులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కేటీఆర్ ఆరోపించారు.42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని,సబ్ ప్లాన్ అమలు చేస్తామని,లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని,ఐదు వందల శాతం బీసీ జనాభానుతగ్గించిందని మండిపడ్డారు.కాగా కేసీఆర్ సంక్షేమ పథకాలు జనంలోకి బాగా చొచ్చుకుపోయిన మాట నిజం.అంతకంటే ఎక్కువ హామీలు ఇస్తే తప్ప జనం తమకు ఓట్లు వేయకపోవచ్చునని రేవంత్ భావించారు. ప్రజల్లో అంచనాలు అమాంతంగా పెంచేశారు.

ఆ అంచనాలు నిలబెట్టుకోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది.రేవంత్ అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అస్తవ్యస్తంగా మారడం,అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉండడం సీఎంను సంక్లిష్టస్థితిలోకి నెట్టివేశాయి.కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి లభించడం సులభం కాదు.అతిపెద్ద సమస్య కేసీఆర్ హయాంలో అమలుచేసిన పథకాల కొనసాగింపు,కొత్తగా కాంగ్రెస్ పార్టీ పరంగా ఇచ్చిన గ్యారంటీలు.ఆరు గ్యారంటీలతో పాటు, నిరుద్యోగ భృతి,చదువుకునే ఆడపిల్లలకు ఈస్కూటర్ల హామీల అమలు కష్టమవుతోంది.

చాలీ చాలని నిధులతో రోజువారీ పాలనకు గగనంగా ఉన్న వేళ,అటు కేసీఆర్ పథకాలు,ఇటు కాంగ్రెస్ గ్యారంటీలను అమలుచేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వ ప్రతిభకు,పాలనాపరమైన తెలివితేటలకు అగ్ని పరీక్ష.అప్పో సప్పో చేసి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తే,అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత తప్పదు.ఆరు గ్యారంటీల అమలుకే దాదాపు 70 వేల కోట్లు ఖర్చుకావచ్చునన్నది ఒక అంచనా.ఇప్పటికే తెలంగాణ అప్పుల అగ్నిపర్వతంపై ఉన్నది.రెండు లక్షల వరకూ వ్యవసాయ రుణమాఫీ కింద 18 వేల కోట్లు ఒకేసారి పంపిణీ చేశారు.కానీ ఈ అంశాన్ని 'మార్కెటింగ్' చేసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైన నేపథ్యంలో ప్రజల్లో బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారమే దూసుకుపోతున్నది.'రైతు భరోసా' పేరుతో 'రైతు బంధు' కింద నగదు పంపిణీ కొద్దిరోజుల క్రితమే ఒక ఎకరం ఉన్న రైతులతో మొదలైంది.

> **కేసీఆర్ సంక్షేమ పథకాలు జనంలోకి బాగా చొచ్చుకుపోయిన మాట నిజం. అంతకంటే ఎక్కువ హామీలు ఇస్తే తప్ప జనం తమకు ఓట్లు వేయకపోవచ్చునని రేవంత్ భావించారు.ప్రజల్లో అంచనాలు అమాంతంగా పెంచేశారు. ఆ అంచనాలు నిలబెట్టుకోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది.**

కాంగ్రెస్ పార్టీలో ఏ ముఖ్యమంత్రి అయినా ఎదుర్కొనే ప్రధాన సమస్య 'ఇంటిపోరు'. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పార్టీని తన భుజాల మీద వేసుకుని నడిపించి అధికారంలోకి తీసుకువచ్చిన రీతిలోనే రేవంత్ పోరాట పటిమ కనిపించింది.ఈ కారణంగానే డిప్యూటీ సీఎం ,అలాగే మంత్రుల ఎంపిక విషయంలో జరిగినంత చర్చ సీఎం ఎంపికపై జరగలేదు. కాంగ్రెస్ గెలిస్తే రేవంత్ సిఎం అనేది ముందుగానే ఖరారైన వ్యవహారం. వైఎస్ కాంగ్రెస్ కుటుంబంలోని వ్యక్తి.ఒక్కొక్క మెట్టు నిర్మించుకుంటూ,అనేక కష్టనష్టాలకు ఓర్చి దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ముఖ్యమంత్రి పదవిని కైవసం చేసుకున్నారు.కాంగ్రెస్‌లో బాధ్యత భుజానేసుకుని కష్టపడేవారు తక్కువై,పదవులు ఆశించేవారు ఎక్కువయిన సందర్భంలో రేవంత్ తన చురుకుదనం ,దూకుడుతో ఇటు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల్ని,ఢిల్లీలో పార్టీ హైకమాండ్ ను ఆకట్టుకోగలిగారు.మంత్రి పదవి నిర్వహించకుండానే ఏకంగా ముఖ్యమంత్రి అయ్యారు.కాంగ్రెస్‌లో పాతుకుపోయిన హేమాహేమీలను వెనక్కు నెట్టి సీఎం పీఠం సాధించిన నాయకుడు. ఇప్పటికి అంగీకరించినా,భవిష్యత్తులో రేవంత్ ను దెబ్బతీసే అదును కోసం కొందరు సీనియర్లు ఎదురు చూస్తుంటారనడంలో ఎవరికీ సందేహం లేదు.

> **రేవంత్ రెడ్డి సోషల్ మీడియా ఆధారంగా అధికారంలోకి వచ్చారన్న వాదన కరెక్టు కాదు.తాము కూడా ముప్పై యూట్యూబ్ చానళ్లు పెట్టి ఉంటే అధికారంలోకి వచ్చేవాళ్లమంటూ కేటీఆర్ చాలా సందర్భాలలో కామెంట్ చేయడమూ కరెక్టు కాదు.రెండు వాదనలు తప్పు.ప్రజల్ని తక్కువ అంచనా వేసే ధోరణితోనే ఇలాంటి వాదనలు వస్తుంటాయి.**

రాష్ట్రాల్లో బలమైన ఎదురులేని నాయకులు లేకుండా వాళ్లకు పోటీగా ఇద్దరో,ముగ్గురో ఎప్పుడూ పోటీపడుతూ ఉండేవారు. కేంద్రంలో తిరుగులేని ఇందిరాగాంధీ నాయకత్వం ఉన్నప్పుడు హైకమాండ్ ఉద్దేశపూర్వకంగా 'అసమ్మతిని' ప్రోత్సహించేది. కేంద్రంలో బలమైన నాయకత్వం లేక,రాష్ట్రాల్లోనూ అలాంటి ఇమేజ్ ఉన్నవారు లేకపోతే మొదటికే మోసమని గ్రహించినందున ముఖ్యమంత్రును మార్చే ఆనవాయితీకి సోనియా, రాహుల్ గాంధీ తెర దించారు. స్థానిక నాయకులకు ఎక్కువ స్వేచ్ఛ ఇస్తున్న వాతావారణం నెలకొంది.కనుక రేవంత్ 'ఇంటిపోరు' ఎదుర్కోవడం కష్టం కాదు.

> **కేంద్రంలో బలమైన నాయకత్వం లేక,రాష్ట్రాల్లోనూ అలాంటి ఇమేజ్ ఉన్నవారు లేకపోతే మొదటికే మోసమని గ్రహించినందున ముఖ్యమంత్రును మార్చే ఆనవాయితీకి సోనియా,రాహుల్ గాంధీ తెర దించారు. స్థానిక నాయకులకు ఎక్కువ స్వేచ్ఛ ఇస్తున్న వాతావారణం నెలకొంది.కనుక రేవంత్ 'ఇంటిపోరు' ఎదుర్కోవడం కష్టం కాదు.**

తెలంగాణ ప్రగతిలో కీలకపాత్ర పోషిస్తున్న హైదరాబాద్ పైన ఫోకస్ పెట్టడంతో పాటు, గ్రామాల అభివృద్ధిపైన కూడా ఫోకస్ పెట్టడం రేవంత్ కు చాలెంజింగ్ పని. తెలంగాణ ఆదాయంలో,ఎదుగుదలలో గుండెకాయ . కొంత ఫోకస్ తప్పదు.బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ వరకూ మంచి ఇమేజే ఉంది.కేటీఆర్ హైదరాబద్ ఇమేజ్ పాడుకాకుండా ముందంజ వేసేలా చేశారని పేరుంది. ప్రాంతీయ ఉద్వేగాలు, ఉద్రికత్తలు ఎక్కడా రాకుండా గ్లోబల్ ఇమేజ్ దెబ్బతినకుండా కాపాడారన్న పేరు ఉంది.పెట్టుబడుల ప్రవాహం కూడా అలాగే సాగింది .ఇప్పుడు కనుక ఇతరత్రా హామీల బరువుకు హైదరాబాద్ మీద ఫోకస్ తగ్గితే, అది ఇమేజ్‌కు దెబ్బ అవుతుంది.హైదరాబాద్ తెలంగాణ పాలకుల ఇమేజ్‌లో ప్రధాన పాత్ర కచ్చితంగా పోషిస్తుంది.

అటు పాలనాపరంగా కానీ,ఇటు పార్టీలో కానీ నాడు వైఎస్‌కు ఉన్నంత పట్టు రేవంత్ కు లేదన్నది నిజం. ప్రత్యర్థులు,పార్టీలోని అసమ్మతి వాదులతో పాటు రాష్ట్రంలో పాగా కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న బీజేపీ కూడా అదును కోసం కాచుకొని ఉన్నది.ఉద్యమ పార్టీ అయి ఉండి ప్రశ్నించడమే నేరంగా కేసీఆర్ ప్రభుత్వం గతంలో వ్యవహరించింది.పార్టీని 'తెలంగాణ'కు పర్యాయపదంగా మార్చి 'మన రాజ్యం వచ్చాక కూడా ఆందోళనలు ఎందుకు' అనే స్వరంతో మాట్లాడడం కేసీఆర్ కు చెల్లింది.కేసీఆర్ పాలనా తీరు మీద,వ్యవహారశైలి మీద చాలామందికి తీవ్ర అసంతృప్తి కలిగింది.

'నా మాటే శాసనం' గా కేసీఆర్ వ్యవహరించారు. తాను ఒక నిర్ణయం తీసుకుంటే దాన్ని సమీక్షకు పెట్టడం కానీ,లేదా అవసరమైతే ఆ నిర్ణయాలను ఉపసంహరించుకోవడం కానీ జరిగిన దాఖలాలు లేవు.అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి తమ ప్రభుత్వ నిర్ణయాలపై వివిధ వర్గాల ప్రజల్లో సానుకూలత లేకపోతే,కొన్ని విషయాల్లో వ్యతిరేకత ఎదురైతే వాటిని వెనక్కి తీసుకోవడానికి ఎలాంటి 'ఇగో'కు పోవడం లేదు.నిర్మల్ జిల్లాలో ఇథనాల్ యూనిట్ ఏర్పాటుపై వచ్చిన అలజడిని గుర్తించి ఆ పరిశ్రమ అనుమతులను ప్రభుత్వం రద్దు చేసింది.అలాగే 'కులగణన' వ్యవహారంలోనూ ప్రతిపక్షాలు,పలు బిసి సంఘాలు ,మేధావుల అభ్యంతరాలను రేవంత్ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకున్నది.వారందరి డిమాండ్ మేరకు 'రీ సర్వే' తలపెట్టారు.ఇలాంటి దృశ్యాలు కేసీఆర్ హయాంలో లేవు.కనుక ప్రభుత్వ పరంగా పొరబాట్లు,తొందరపాటు చర్యలు జరిగినప్పుడు వాటిని సరిదిద్దుకోవడం ప్రజాస్వామిక లక్షణం.రేవంత్ రెడ్డి కేసీఆర్ కు 'రివర్స్' లో ప్రయాణిస్తున్నారు.ప్రజాస్వామిక వాతావరణం ఏర్పడడం,ఆ వాతావరణాన్ని నిలబెట్టడం తెలంగాణలో చాలా కష్టమని 2023 డిసెంబర్ వరకు జనం భావించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 'మార్పు' కనబడుతోంది.కులగణనపై తాము కాంగ్రెస్ పార్టీ మెడలు వంచినట్టుగా బిఆర్ఎస్ ఎంత ప్రచారం చేసుకున్నా ,రాజకీయ మైలేజీ మాత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లభించింది.ఆయన నిర్ణయం బిఆర్ఎస్ పార్టీని ఆత్మరక్షణలో పడేసింది.



**- ఎస్.కే.జకీర్, సీనియర్ జర్నలిస్ట్**

'మైండ్ గేమ్' లో కేసీఆర్,ఆయన కుటుంబసభ్యులు నిష్ణాతులు.అందుకు పెద్దగా ఉదాహరణలు అవసరం లేదు.రేవంత్ రెడ్డి పాలనా 'వైఫల్యాల'పై కేటీఆర్ సారథ్యంలోని సోషల్ మీడియా వీరంగం చేస్తోంది. ఇటు కాంగ్రెస్ పార్టీలో అలాంటి 'మెకానిజం' లేదు. ప్రభుత్వానికి పాజిటివ్ కాగల అంశాలను కూడా 'మార్కెటింగు' చేసుకోలేని దుస్థితిలో ఉన్నది.ఇందుకు ప్రధాన కారణం.పార్టీలో,ప్రభుత్వంలో 'ఎవరికి వారే యమునా తీరే' అన్న విధంగా పనిచేస్తుండడమే.ఏ సమస్య వచ్చినా 'అంతా సీఎం చూసుకుంటారు. మా కేమి సంబంధం' అన్నట్లుగా మంత్రులు,శాసనసభ్యులు వ్యవహరిస్తున్నారు.తాము తమ బుద్ధిని ఉపయోగించి,సొంతంగా ఆలోచించే అవకాశం ఇవ్వకుండా వాళ్ళ మనస్సును బిఆర్ఎస్ విజయవంతంగా 'డైవర్టు' చేస్తోంది.కాంగ్రెస్ నాయకత్వం ఇలాగే కాలయాపన చేస్తే ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై 'కృత్రిమ వ్యతిరేకత'ను ఎగదోయడం కేసీఆర్ పార్టీకి సులువైన పని.

> **కాంగ్రెస్ పార్టీలో ఏ ముఖ్యమంత్రి అయినా ఎదుర్కొనే ప్రధాన సమస్య 'ఇంటిపోరు'. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పార్టీని తన భుజాల మీద వేసుకుని నడిపించి అధికారంలోకి తీసుకువచ్చిన రీతిలోనే రేవంత్ పోరాట పటిమ కనిపించింది.ఈ కారణంగానే డిప్యూటీ సీఎం,అలాగే మంత్రుల ఎంపిక విషయంలో జరిగినంత చర్చ సీఎం ఎంపికపై జరగలేదు.**

> **'మైండ్ గేమ్' లో కేసీఆర్,ఆయన కుటుంబసభ్యులు నిష్ణాతులు.అందుకు పెద్దగా ఉదాహరణలు అవసరం లేదు.రేవంత్ రెడ్డి పాలనా 'వైఫల్యాల'పై కేటీఆర్ సారధ్యంలోని సోషల్ మీడియా వీరంగం చేస్తోంది.ఇటు కాంగ్రెస్ పార్టీలో అలాంటి 'మెకానిజం' లేదు.ప్రభుత్వానికి పాజిటివ్ కాగల అంశాలను కూడా 'మార్కెటింగు' చేసుకోలేని దుస్థితిలో ఉన్నది.**

---

**రచనలకు ఆహ్వానం**

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

**మీ రచనలు పంపాల్సిన చిరునామా:**
mahaapatrika@gmail.com
whatsapp-
7436939999

# ఆహార కల్తీని అరికట్టాలేమా!?

ప్రాతన సమాజంలో కల్తీ అనే మాట సిగ్గుపడే అంశం అయితే!నేటి నాగరీక సమాజంలో అది సర్వవ్యాపితమైసర్వ జనీన అంశం అయ్యింది?విశ్వ వ్యాపితం అవుతున్న ఈకల్తీ అనబడే మహమ్మారి నుండి ప్రజలకురక్షణ కల్పించే బాధ్యత ఆదునిక ప్రభుత్వాలకులేదా?ఉంది.కానీ, ఎందుకు మౌనం దాల్చుతున్నారు.ఎన్నో హామీలు,పథకాలు ప్రకటిస్తున్న రాజకీయ పక్షాలు ఈకల్తీ గురించి ఎందుకు మాట్లాడడంలేదు?ఇవన్నీ ప్రశ్నలే! అసలు కల్తీ అంటే ఏమిటి?మనతొలికల్తీనిరోధక చట్టం "ప్రివెన్షన్ ఆఫ్ ఫుడ్ అల్టరేషన్ యాక్ట్ 1954ప్రకారం "ఆహారాన్ని అసురక్షిత స్థితి లో ఉంచడం,లేదాసూచించిన ప్రమాణాలకు అనుగుణంగా ఆహారం లేకపోవడం, నిర్ధారిత బ్రాండ్ కు భిన్నమైన,లేదా అదనపు పదార్థాలు, ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలు కలిగిఉన్నా,రసాయనపదార్థాలు చేర్చడం, పోషకాలు తొలగించిన ఆహార పదార్థాలను" కల్తీ గా చట్టం నిర్వచించింది.ఈచట్టంప్రకారంచూస్తే కల్తీ అనేది,అందులేదు!, ఇందులేదుఅన్న సందేహం వలదు! ఎందెందు వెతికినా!అందందునా ?అణువు అణువు నాఈకల్తీ మహమ్మారి వ్యాపించిందని అర్థం అవుతుంది.ఈకల్తీగురించి మాట్లాడే ముందు ప్రజలకు నిత్యావసరం అయిన ఆహార కల్తీ గురించి మాట్లాడుకుందాం! ఆహారం అంటే తినడం,త్రాగడం,మందు కల్పబడిన నీరు ఇవన్నీ వస్తాయి.తినడం విషయం కు వస్తే బియ్యం, పప్పులు,ఉప్పులు, కూరగాయలు ,వివిధ రకాల పిండి పదార్థాలు,వెచ్చాలు,మాంసం,వీదులవెంట దొరికే అన్నిరకాల ఆహారం,బేకరీ ఫుడ్స్, బిర్యానీ, బిస్కెట్లు తదితరాలు అన్నీ కల్తీ మయమే!ఇక త్రాగే విషయం చూస్తే పాలు, మంచినీరు, కూల్ డ్రింక్ లు ప్రధానంగా ఆస్థానం ఆక్రమిస్తాయి.ఇక పాలు పసిపిల్లలు నుండి వృద్ధుల వరకు పోషకాహారం గా తీసుకుంటున్నాం.అయితే ఒక నాడు పాలలో నీళ్ళు కలిపితే వింతగా,కల్తీ గా చూసిన కాలం నుండి కాలకూట విషాలను పాల రూపంలో త్రాగుతున్న ఆదునిక సాంకేతిక యుగంలో మనం బ్రతుకుతున్నాము.నిత్యావసర ఆహార పదార్థం అయిన పాలు పెద్ద పెద్ద డైరీలలో నుండి ప్యాకెట్ల రూపంలో, చిన్న చిన్న పాల వ్యాపారుల నుండివిడిగా లభ్యం అవుతున్నాయి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో సైతం గోవులు, గేదెలు అంతరించిపోతున్న ఈకాలంలో ఇప్పడి ముబ్బడిగా పెరిగిపోతున్న జనసంఖ్యకు అనుగుణంగా సరిపడా పాల ఉత్పత్తి ఎక్కడ నుండి జరుగుతుంది?అనుమానాస్పదమే! ఎందుకంటే,డైరీలలో చాలా తక్కువ సంఖ్యలో గేదెలు ఉన్నాయి.గతంలో మాదిరిగా గ్రామీణ ప్రాంతాల్లో పాల సేకరణ జరగడం లేదు?అంతంతమాత్రమే! మరి ఎక్కడనుండి లక్షలాది లీటర్ల పాలు నిత్యం ప్రజలకు పంపిణీ జరుగుతుంది?అనే ప్రశ్నకుజవాబులేదు? పాలు మాత్రం నూటికి నూరు శాతం కల్తీనే జరుగుతుంది.ఉదాహరణకు పాలలో నీళ్ళు కలపడం వలనదానిలో లభించే పోషకాలలో సమతుల్యత కోల్పోతాయి.అంతవరకు పర్వాలేదు!కానీ,పాలలో ఇంకా ఏమేం కలిప బడుతున్నాయో తెలుసుకుంటే మనం అసలు పాలు అనే మాటనే అసహ్యించుకునే పరిస్థితి.పాలలో 9రకాల కల్తీ జరుగుతుంది. 1)పాలలో నీళ్ళు, కలుషిత నీటిని కలపడం సాదారణ అంశం అయ్యింది. 2)పాలు తెల్లదనం, కొవ్వు పెంచడం కోసం యూరియా కలుపుతున్నారు.దీనివలనమూత్రపిండాలు దెబ్బ తింటాయి. 3)పాలసాంద్రత కోసం సుక్రోజ్ అనబడే రసాయనం కలుపుతున్నారు 4) లాక్టోమీటర్ రీడింగ్ కోసం గ్లూకోజ్ కలుపుతున్నారు.ఇదిమదు మేహ రోగులకు ప్రాణాంతకం. 5)పాలసాంద్రత కోసం పిండి పదార్థాలు కలపడం వలన పసిపిల్లలు అతిసారం బారిన పడుతున్నారు. 6)పాల సాంద్రత కోసం 'హైడ్రోజన్ పెరాక్సైడ్ 'కలుపు తున్నారు.దీనివలన పొట్టలో పుండ్లు ఏర్పడే అవకాశం ఉంది. 7) పాలు పరిమాణం పెంచడానికి సాధారణంగా కలపబడుతున్న"మాల్టోడెక్సిన్"అనబడే రసాయనం వివిధ రకాల అలర్జీలు, విరేచనం కు కారణం అవుతుంది. 8)పాలలో నీటిని గుర్తించకుండా ఉప్పు(సోడియం క్లోరైడ్)కలుపుతున్నారు.ఇదిఅదిక రక్తపోటుకు కారణం అవుతుంది 9)పాలలో ఆమ్ల తటస్థీకరణ కొరకుకున్యూట్రలైజర్లు అయిన,ఆల్కాలీ బైకార్బోనేట్ ,కార్బోరేట్లు కలుపుతున్నారు,ఇది అంత శ్రేయస్కరం కాదు! నిజంగా పాలకల్తీ పెద్ద ప్యాక్టరీల స్థాయిలో మొదలై వ్యక్తి గత ఉత్పత్తులు స్థాయికి చేరింది.ఇక కూల్ డ్రింక్ లలో ,నిల్వా నీటి అమ్మకాల్లో పురుగుమందు అవశేషాలు ఉంటున్నాయని ఎప్పుడో నిగ్గు తేల్చారు.ఇక ఆహార ఉత్పత్తులు ఇన్ని రకాల కల్తీ లు అవుతుంటే ప్రజలు సంరక్షణ వాగ్దానం చేసిన ప్రభుత్వాలు కానీ,సమాజం సుబీక్షంగా ఉండాలి అని ఆశించే పౌరులకు గానీ కల్తీ అరికట్టడంలో బాధ్యత లేదా?వ్యాపారులు సైతం స్వల్ప లాభం కోసం విలువైన మానవ ప్రాణాలు కల్తీ పేరుతో పణంగా పెట్టడం ఎంతవరకుసబబు!?ఇక ఆహార కల్తీ విషయం కొలిస్తే ప్రతి ఆహారపదార్థాన్ని అనుమానంతో చూడాల్సిన దుస్థితి సమాజంలో నెలకొంది.ఇప్పుడుయువత మక్కువగా తింటున్న బిర్యానీ నుండి వివిధ రకాల వీది ఆహారం కలుషిత ఆహారం గానే సరఫరా చేయబడుతున్నాయి.కల్తీని అరికట్టి ప్రజలు తరపున నిలబడడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుఇండియన్ (పీనల్ కోడ్ 45ఆఫ్ 1860)సెక్షన్(9) ప్రకారం ఆహార తనిఖీ అదికారులు నియామకం తోపాటు ,ప్రతి ఆహార తనిఖీ అధికారి, అందుబాటులో ఉండిప్రజల సేవకులుగాఉండాలి అని చట్టం నిర్దేశించింది.కానీ!వీరెక్కడుంటారో కల్తీవ్యాపారులకు తప్ప ప్రజలకు తెలియని పరిస్థితి ఉంది.ఆహార వ్యాపారులతో లావాదేవీలు తేడా వేస్తే తనిఖీల పేరుతో అప్పుడప్పుడు హడావిడి చేయడం తప్ప చట్టంలో పేర్కొన్నట్లు ప్రజల తలలో నాలుక లాగా ఎక్కడా కనిపించరు. ప్రభుత్వాలు పట్టించుకోవు?మరికల్తీఎలా అరికడతాము? ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 272,273 ప్రకారం ఏర్పడిన "ఆహార భద్రతా చట్టం 2006"అనుసరించి కల్తీకి పాల్పడితే లక్ష రూపాయల జారీమానా తోపాటు రెండు ఏళ్ళు పాటు కారాగార శిక్ష విధించబడు తుంది. ఒకవేళ కల్తీ మూలంగా వ్యక్తి మరణించాడని నిర్ధారణ అయితే కల్తీ చేసిన వ్యక్తి కి జీవిత ఖైదు లేదా పదేళ్ళు జైలు శిక్ష విధించి వచ్చని చట్టం చెబుతోంది.ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రతిఏటా ఆహార కల్తీ వలన 42,000మంది పెద్దలు,1,25,000మంది పిల్లలు మరణిస్తున్నారు.ఎంతమంది కల్తీ వ్యాపారులకు శిక్షలు వేశారు అనే గణాంకాలు మాత్రం మనకు కనపడవు!వినపడవు!? మనదేశంలో కూడా కల్తీ ఆహార పదార్థాలను వాడడం వలన ప్రతిపదిమరణాలలో ఒక మరణం కల్తీ వలన సంభవిస్తుంది.కల్తీ నిరోధంకోసం ఫుడ్ ఆడాల్టరేషన్ చట్టాల ప్రకారం మనదేశంలో "ఫుడ్ సేఫ్టీఅండ్ స్టాండర్డ్ అథారిటీస్ ఆఫ్ ఇండియా"అనబడే సంస్థ ఏర్పడింది.ఈ సంస్థ మూడు రకాల వర్గీకరణతో ఆహార వ్యాపారం కొరకు లైసెన్స్ లు జారీ చేస్తుంది. ఏడాదికి 12లక్షల అదాయం, ఏడాదికి 12లక్షలనుండి 20 కోట్ల రూపాయల ఆదాయం,20కోట్ల రూపాయల పైబడిన వ్యాపారం.ఈమూడు క్యాటగిరీల లైసెన్స్ జారీతో పాటు , భద్రమైన ఆహారం,సరైన ఆహార ప్రమాణం,నమ్మకమైన ఆహారం, ఆహార ఎగుమతులు, దిగుమతులు, ఆహార అమ్మకాలు,నిల్వలలో తలెత్తే న్యాయ సమస్యలు ఈసంస్థనే పరిష్కారం చూపుతుంది.ఇన్ని చట్టాలు ఉన్నా ,శిక్షలు నిర్ధారించబడినా?కల్తీ కి పాల్పడే వారికి భయం కానీ,భక్తి గానీ కల్పించకపోవడం, సమాజంలో నెలకొన్న ఉదాసీనత, అవినీతి మూలంగా కల్తీని సర్వజనీనం చేయడం,నివారించే యంత్రాంగం చేష్టలుడిగి చూడడం, ప్రభుత్వాలతో కల్తీవ్యాపారుల మిలాఖత్, సమాజం కూడా కల్తీపట్ల ఉదాసీనత కనపర్చడం కల్తీ మహమ్మారి విస్తరణకు కారణం అవుతుంది.ఇప్పటికైనా ప్రభుత్వాలు కల్తీ నివారణ చట్టాలకు పరిమితం చేయకుండా, 108,104,102 మొబైల్ సేవలు మాదిరిగా ప్రజలు చెంతకు వెళ్ళి కల్తీ నిర్ధారణ పరీక్షలు జరపడం,కల్తీ దారులనుచట్టబద్దంగా కేసులు పెట్టి శిక్షింపజేయడం,చట్టంలో పేర్కొన్న విధంగా ఫుడ్ ఇనస్పెక్టర్లు,తనిఖీ అదికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండడం ద్వారా కొంతలో కొంతైనా కల్తీని అరికట్టే అవకాశం ఉంది. ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వాల బాధ్యత కూడా అనే విషయం గుర్తెరగాలి.కల్తీ విషయం లో ప్రజలు,సమాజం కూడా అప్రమత్తం కావాల్సిన అవసరం ప్రస్తుత కాలంలో మరింత ఉంది.కల్తీ ని అరికట్టే విషయం లో ప్రతిపౌరుడి సామాజిక బాధ్యత కూడాఉంది!



**ఎన్.తిర్మల్, సీనియర్ జర్నలిస్టు**
సెల్:9441864514,

ROBOTICS TECHNOLOGIES
WWW.ROBOTICSTECHNO.COM

WWW.ROBOTICSTECHNO.COM

# URGENT JOB OPENINGS FOR HUMAN RESOURCES (HR) SPECIALISTS

**FREE FULLY AIR-CONDITIONED (AC) WOMEN'S HOSTEL**

**SALARY** : **RS. 14,000/- PER MONTH**
VERY LIMITED HOSTEL VACANCIES

**QUALIFICATION** : **BACHELORS**

**EXPERIENCE** : **FRESHERS**

- FREE HOSTEL ACCOMMODATION NEARBY OFFICE
- FREE FULLY AIR-CONDITIONED (AC) WOMEN'S HOSTEL
- SALARY HIKE: AFTER COMPLETING 6 MONTHS
- HR SPECIAL INCENTIVES & BONUSES
- FREE WI-FI, TV & QUALITY FOOD IN THE HOSTEL
- WORKING DAYS: MONDAY TO FRIDAY (US TIMINGS) ONSITE
- WEEK-OFFS: SATURDAY & SUNDAY
- JOB LOCATION: BANJARA HILLS, HYDERABAD
- EXCELLENT ENGLISH COMMUNICATION REQUIRED



**INDIA BRANCH**
43/A/1, RD NO. 12, UNION BANK ATM LANE MLA COLONY, BANJARA HILLS HYDERABAD-34

**TEXAS BRANCH**
423 W WHEATLAND RD, SUITE 103A, DUNCANVILLE
TEXAS 75116-4605. UNITED STATES

**VERMONT BRANCH**
69 ALLEN ST RUTLAND
VERMONT 05701, UNITED STATES

**OKLAHOMA BRANCH**
322 N 3RD AVE,
DURANT, OKLAHOMA 74701,
UNITED STATES

**NEBRASKA BRANCH**
639 5 LOCUST ST,
GRAND ISLAND
NEBRASKA 68801,
UNITED STATES

**INTERVIEWS TIMINGS**
**11 AM TO 1 PM**

HR RECRUITER
**PHONE**
**95159 79925**

OFFICE PHONE:
**99085 31646, 80196 01108**

## INTERVIEWS ADDRESS
43/A/1, RD NO. 12 UNION BANK ATM LANE, MLA COLONY BANJARA HILLS, HYDERABAD - 34

# నిబద్ధతతో ప్రజా వినతులను పరిష్కరించండి

## బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే



**వరంగల్, మహా:** నిబద్ధత తో ప్రజల వినతుల పై స్పందించి పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం ప్రజా వాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధా నకార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కమిషనర్ హాజరై వివిధ సమస్యల పరి ష్కారం కోసం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తు లను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికా రులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా..

1.ఇంజనీరింగ్....22
2.హెల్త్ & సానిటేషన్.....07
3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...04
4.టౌన్ ప్లానింగ్....31
5.మంచినీటి సరఫరా.....10
6.హార్టికల్చర్....02

మొత్తం = 76.. గా అధికారులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో అదనపు కమిషనర్ జోనా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, హెచ్ ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన సంబరాలు

- కేసీఆర్ భారీ కటౌట్ కు పాలాభిషేకం, పులాభిషేకం
- గులాబీ మయమైన వరంగల్ తూర్పు
- మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్









**వరంగల్, మహా:** బిఆర్ఎస్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ రథసారథి మాజీ ఎమ్మెల్యే నన్న పునేని నరేందర్ ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ జంక్షన్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భారీ కటౌట్ కు పాలాభిషేకం తోపాటు వివిధ రకాల పూలతో అభిషేకం నిర్వహించారు. మొదటగా పోచమ్మమైదాన్ జంక్షన్ లో భారీ కటౌట్ కు పా లభిషేకం, పులాభిషేకం చేసిన అనంతరం భారీ బాణాసంచా నడుమ డీజే సౌండ్స్ తో కార్యకర్తలతో కలిసి కేసీఆర్ 72 వ జన్మదిన సందర్భంగా 72 కిలోల భారీ కేక్ కట్టింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు కార్యకర్తలలో ఫుల్ జోష్ నింపిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. వరంగల్ తూర్పు నియోజకవర్గం కార్యకర్తలతో నిండి గులాబీ జెండాలతో గులాబీ మయమైన పోచమ్మమైదాన్ జంక్షన్. అనంతరం కార్యకర్తలతో కలిసి భారీ కేక్ ను ఏర్పాటు చేసి కార్యకర్తల నడుమ వారితో కలిసి కేక్ కట్టింగ్ చేసి కేసీఆర్ కు వినూత్నమైన రీతిలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సం దర్భంగా మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు వృక్షర్చనా లో భాగంగా వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి సీకేఎం కళాశాల మైదానంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో 34 వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**గులాబీ సైనికులు బెదిరింపులకు భయపడరు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.**

కేసీఆర్ జన్మదినం సందర్బంగా సోమవారం పోచమ్మమైదాన్ లో తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ భారీ కటౌట్, జన్మదిన సంబరాలను చూసి సహించని కొందరు అల్లరి ముకలు కుట్ర పన్ని, జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకున్నప్పటికీ కటౌట్ ను కూల్చి వేశారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అక్కడికి కార్యకర్తలతో చేరుకొని వెంటనే మళ్ళీ భారీ కటౌట్ ను ఎదస్థానంలో పెట్టించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ కెసిఆర్ జన్మదినం సందర్బంగా సోమవారం వేడుకల ను చూసి కొందరు ఓర్వలేక ఇలాంటి కుట్రలు పన్నిన్నారు. కలెక్టర్ గారి అనుమతి తీసుకున్న కూడా అధికారులు ఇంతటి దారుణనికి పాల్ప డటం సిగ్గుచేటు, ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన ఎలాంటి బెదిరింపులకు కూడా భయపడేది లేదు, మేమంతా గులాబీ సైనికులం కేసీఆర్ శిష్యులం రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధి కారంలోకి వస్తుంది అప్పుడు ప్రతిదీ గుర్తుపెట్టు కుంటామని నరేందర్ స్పష్టం చేశారు.



# నిబంధనలు పాటిస్తేనే అనుమతులు

## బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే



**వరంగల్, మహా:** గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ పరిధిలో భవన నిర్మాణాలకు నిబంధ నలు పాటిస్తేనే అనుమ తులు జారీ చేస్తామని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే స్పష్టం చేశారు. నూతన భవనాల నిర్మాణాలకు అనుమతుల మంజూరు బడా భవన నిర్మాణాలకు ఆక్యుపెన్సి సర్టిఫికెట్ ల జారీకై సోమవారం కమిషనర్ నగర పరిధి లోని సుబేదారి ప్రాంతం లోగల పోస్టల్ కాలనీ ప్రకాశ్ రెడ్డి పేట ప్రాంతం లో గల లోటస్ కాలనీ ఖాజీపేట ప్రాంతం లో క్షేత్ర స్థాయి లో పర్యటించి నమోదు చేసిన వివరాలను కొలతలు వేసి పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ టి ఎస్బీపాస్ ద్వారా భవన నిర్మాణాల అనుమతుల కోసం దరఖాస్తు చేసిన నేపథ్యం లో సూచించిన ధృవ పత్రాలు నమోదు చేసి నిబంధనలు పాటిస్తే చట్టం కు లోబడి అనుమతులు మంజూరు చేస్తా మని నిబంధనలు ఉల్లంఘించే వారికి అనుమ తులు ఇవ్వడం జరగదని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసిపిలు యెర్షాద్, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిణకు

# పకడ్బంది ఏర్పాట్లు

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- మార్చి 5 నుండి 25 పరీక్షా కేంద్రాల్లో వార్షిక పరీక్షలు




**వరంగల్, మహా:** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడానికి పకడ్బంది ఏర్పా ట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మార్చి 5వ తేదీ నుండి జరిగే ఇంటర్ పరీక్షల ని ర్వహణపై సోమవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలెక్టర్ కలసి ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనరల్, వొకేషనల్ ఇంటర్ పరీక్షలు మార్చి 5 నుంచి 25 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యా హ్నం 12 గంటల వరకు జరుగుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 26 పరీక్షా కేంద్రాల్లో ప్రథమ సం వత్సరం జనరల్ 4967, ఒకేషనల్ 848 మొత్తం 5815 విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం జనరల్ 5739, ఒకేషనల్ 767 మంది మొత్తం 6506 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేయాలని ఆదే శించారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సెంటర్లలో మాస్ కాపీయింగ్, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారికి ధైర్యం చె ప్పాలని అన్నారు. విద్యార్థులకు ఏమైనా సందేహా లుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 నెంబరును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వార్షిక పరీక్షలకు గాను అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతుల తోపాటు సీసీ కెమెరాలు తప్ప నిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను సరిగా సీల్‌చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పక డ్బందీగా చేపట్టాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతారాయ విద్యు త్తు సరఫరా, బిఎస్ ఎన్ ఏల్ ఇంటర్నెట్, వైద్య ఫస్ట్ ఎయిడ్ శిబిరం, ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు ,విద్యుత్తు, ఆర్టీసీ, పోలీసు, పోస్టల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 2027లో చంద్రయాన్-4

# ప్రయోగం

### మిషన్‌పై కీలక విషయాలు చెప్పిన ఇస్రో ఛైర్మన్



**మహా :** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో వచ్చే ఏడాది గగన్‌యాన్, సముద్రయాన్ మిషన్‌ల లాంఛ్ కు సిద్ధమవుతోంది. ఆ తర్వాత అంటే 2027లో చంద్రయాన్-4 ప్రయోగించనుంది. ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ కీలక విషయాలు మీడియాతో పంచుకున్నారు. మూన్ సౌత్ పోల్‌పై సురక్షితంగా దిగిన తర్వాత చంద్రయాన్-3 మిషన్ చంద్రుని ఉపరితల ఖనిజాలు , ఉష్ణ ప్రవణతలు , ఎలక్ట్రాన్ క్లౌడ్స్, సిస్మిక్ యాక్టివిటీస్ వంటి అనేక ముఖ్యమైన డేటాను అందించింది. అయితే చంద్రయాన్-4 మిషన్ దీనికంటే ఇంకా బిగ్ స్టెప్ వేయనుంది. ఇది చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండిగ్ అవ్వడమే కాకుండా అక్కడి నుంచి రాళ్ల నమూనాలను కూడా సేకరించి భూమికి తీసుకురానుంది" అని వి.నారాయణ్ అన్నారు.

## కెసిఆర్ జన్మదినోత్సవ సందర్భంగా

# రెండోవ డివిజన్లో రక్తదాన శిబిరం

**•ముఖ్యఅతిథిగా జక్కా వెంకట్ రెడ్డి**



**మేడిపల్లి, మహా:** ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ రెండోవ డివిజన్ లో తెలంగాణ జాతిపిత కారణజన్ము డు అభివృద్ధి ప్రదాత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినోత్సవ సందర్భంగా డివిజన్ టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు లకావత్ కిరణ్ నాయక్ ఆధ్వర్యం లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు లెతాకుల రఘుపతి రెడ్డి, జావిద్ ఖాన్, మల్లం వెంకటేశ్వర్లు, రెండో డివిజన్ పార్టీ అధ్యక్షులు పగడాల బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల శ్రీని వాస్, ప్రధాన కార్యదర్శి కూరెల్ల ఉపేందర్, కోశాధికా రి పెద్ది గిరీష్ శ్రీవాస్తవ, పార్టీ సీనియర్ నాయకులు బండారి మల్లేష్, రాధాకృష్ణారావు శంకరాచారి, బాల్ రెడ్డి, శ్రీనివాస చారి కార్యకర్తలు కాలనీవాసులు తదిత రులు పాల్గొన్నారు.

## మళ్లీ వాయిదా పడిన పాలకొండ నగర

# పంచాయతీ చైర్మన్ ఎన్నిక



**పార్వతీపురం మన్యం జిల్లా, మహా:** తీవ్ర ఉత్కంట నడుమ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాలకొండ నగరపంచాయితీ చైర్మన్ ఎన్నిక రేపటికి వాయిదా పడింది. చైర్మన్ పదవిని తమ ఖాతాలో వేసుకునేందుకు వైసీపీ, టీడీపీ వ్యూహాలకు పదును పెట్టాయి దీనిలో భాగంగా sc మహిళా రిజర్వుడ్ స్థానం కావడంతో ఉన్న ఏకైక sc మహిళ కౌన్సిలర్ ఆకుల మల్లేశ్వరి ని టీడీపీ తమవైపు నిలబెడితే ఆమె వైసీపీకి చెందిన కౌన్సిలర్ అని ఆమెకు వైసీపీ బి ఫారం అందజేసింది. టీడీపీ తరపున కౌన్సిల ర్లు సభకు హాజరు అయినా వైసీపీ గైర్హాజరితో ఎన్నిక గందరగోళంగా మారింది. వైసీపీ సభ్యులెవరు లేకపోవడంతో ఇక్కడ గెలుపుకు అవసరమైన 11మంది సభ్యుల కోరం అందు బాటులో లేకపోవడం వల్ల ఎన్నికల అధికారు లుగా వ్యవహరించిన సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ శోభిత చైర్మన్ ఎన్నికను రేపటికి వాయిదా వేశారు.

## అజం జాహి కార్మిక భవన స్థలం కూల్చివేత పై

# రౌండ్ టేబుల్ సమావేశం

**విద్యార్థి, పౌర, మహిళా, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తీర్మానాలు**




**వరంగల్, మహా:** వరంగల్ నగరంలోని కాశీబుగ్గ ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆజం జాహీ మిల్లు కార్మికులు స్థలం, కార్మిక భవనం కూల్చి వేసిన సంఘటన పై రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానాలు. సోమవారం ఆల్ ట్రేడ్ యూనియన్, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, పౌర హక్కుల సంఘాలు , మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆజంజాహి మిల్లు కార్మికుల న్యాయమైన సమస్యల తోపాటు ఆజంజాహి మిల్లు కార్మిక యూనియన్ భవనం కూల్చిన అంశాలపై ఫంక్షన్ హాల్ లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ సిపిఎం పార్టీ జిల్లా నాయకురాలు నలగంటి రత్న మాల అధ్యక్షత వహించగా కార్మిక సంఘాల పక్షాన గన్నారపు రమేష్ ఏఐటీయూసీ నాయకులు, ముక్కెర రామస్వామి సిఐటియు నాయకులు, సాగర్, నర్రా ప్రతాప్ MCPI (U)నాయకులు, సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు అక్కేనపల్లి యాదగిరి, ఐ ఎఫ్ టి యు నాయకులు నున్న అప్పారావు, పౌర హక్కుల నాయకులు కొంపెల్లి ప్రవీణ్, టీపీఎఫ్ నాయకులు జనగం కుమారస్వామి, ఎస్ఎఫ్ఐ నాయకుడు చుక్క శ్రీను, పి డి ఎస్ యు నాయకులు నరసింహారావు, పి వై ఎల్ నాయకులు హరిబాబు, ఆజంజాహి మిల్లు కార్మికుల సంఘం అధ్యక్షులు ఇనుముల శ్రీనివాస్, కాశీబుగ్గ జేఏసీ కన్వీనర్ డాక్టర్ కొణతం కృష్ణ, చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు పెరుమాళ్ళ లక్ష్మణ్ ,ఆర్ఎస్పీ నాయకులు వల్లందాస్ కుమార్ ,మిల్లు కార్మికుడు రమేష్. పై నాయకులతో పాటు కార్మికులు పాల్గొని చర్చిం చారు. ఇట్టి తీర్మానాలు ఆమోదించారు.

1. ఓం నమశ్శివాయ వస్త్ర వ్యాపారవేత్త కార్మిక యూనియన్ వామ పక్షాలపై హైకోర్టులో వేసిన పిటిషన్ ఉపసంహరించుకోవాలి.. అలాగే అట్టి స్థలం రిజిస్ట్రేషన్ రద్దు చేసుకోవాలి. కా ర్మికుల పరం చేయాలని తీర్మానం చేశారు.
2. 318 మంది కార్మికులకు ప్రభుత్వం ప్రత్యేక జీవో అమలు చేసి మిల్లు స్థలంలోనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.
3. ఇవి కాని యెడల అన్ని పార్టీలతో పెద్ద ఎత్తున సదస్సు నిర్వహించాలని తీర్మానాలు చేయడం జరిగింది.

## మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే

# మలిపెద్ది సుధీర్ రెడ్డికి శుభాకాంక్షలు



**•మాజీ కార్పొరేటర్ కేతావత్ సుభాష్ నాయక్**

**మేడిపల్లి, మహా:** మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మల్లిపె ద్ది సుధీర్ రెడ్డి అన్నకు ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేష న్ 2వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ సుభాష్‌నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నకు ఆ భగ వంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ కార్పొరేటర్లు భీంరెడ్డి నవీన్ రెడ్డి, అనంత్, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి, పాశం బుచ్చి యాదవ్, కార్యకర్తలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాపు మళ్ళీ రావాలి

# ప్రజల కష్టాలు తీర్చాలి..

- సంక్షేమ పథకాలలో తెలంగాణ నెంబర్ వన్ గా కేసీఆర్ పాత్ర అమోఘం
- కేసీఆర్ లేని లోటు కనిపిస్తుంది..
- అభిమానుల,కార్యకర్తల మధ్యన ఘనంగా కేసీఆర్.జన్మదిన వేడుకలు
- హాస్పటల్ లో పాలు,పండ్లు పంపిణీ చేసిన మాజి శాసన సభ్యులు అంజయ్య యాదవ్







**షాద్ నగర్, మహా:** కేసీఆర్ హయాంలోనే అసలైన అభివృద్ధి జరిగిందని,ప్రస్తుతం తెలంగాణ లో కేసీఆర్ లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని గుర్తు చేసుకున్నా రు నియోజకవర్గం మాజి శాసన సభ్యులు,బీఆర్ఎస్ ఉద్యమ నాయకులు అంజయ్య యాదవ్...తెలంగాణ రాష్ట్ర సమితి నిర్మాత,ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన కృషివలుడు,రెండు సార్లు ముఖ్యమంత్రి గా చేసిన కల్వకుంట్ల కేసీఆర్ 70వ జన్మదినం సం దర్భంగా నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా భారీ కేక్ కటింగ్ చేశారు... అనంతరం మొక్కలు నాటి,ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్లు బ్రెడ్లు పంపీణి చేశారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ,,,ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొం టున్న ఇబ్బందులు,కష్టాలను చూసి ప్రత్యేక రాష్ట్రం కోసం సకల జనుల సమ్మె ద్వారా ఉద్యమాన్ని తీసు కొచ్చిన ఘనుడు కేవలం కేసీఆర్ మాత్రమేనని గుర్తు చేశారు.నీటి కష్టాలు చూసి మిషన్ భగీరథ కార్యక్ర మం ద్వారా ఇంటింటికి మంచినీటిని అందించిన గొప్ప నాయకులు కేసీఆర్ అని అన్నారు.అందుకే కేసీఆర్ ను బాపు అంటూ ముద్దుగా పిలుచుకుంటార ని తెలిపారు.దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అమలు చేసిన ఘనత కేవలం కేసీఆర్ దక్కుతుందన్నారు.తెలంగాణ లో కేసీఆర్ మళ్ళీ రావాలని కోట్ల మంది మహిళలు,యువకులు,విద్యా ర్థులు కోరుకుంటూన్నారని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో కచ్చితంగా మళ్ళీ బీఆర్ఎస్ కు ప్రజలు పట్టం కడుతారని ఆశభావం వ్యక్తం చేశారు.ఈ కా ర్యక్రమంలో సీనియర్ నాయకులు,కేశంపేట మాజి ఎంపీపీ రవీందర్ యాదవ్,నందిగామ జడ్పీటీసీ ఈట గణేష్,తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల శాఖ మాజి చైర్మన్ రాజవరప్రసాద్,సీనియర్ ఉద్యమ నాయకు రాలు గడ్డం రాజ్యలక్ష్మి యాదవ్,మున్సిపాలిటీ మాజి చైర్మన్ నరేందర్,కేశంపేట మాజి కో ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్,మాజి కౌన్సిలర్లు,మాజి సర్పంచులు, మాజి ఎంపీటీసీలు,అభిమానులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు...

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు టెన్షన్

## నేడు కీలక తీర్పు



**హైదరాబాద్, మహా:** బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు మంగళవారం సుప్రీంకోర్టులో వి చారణకు రానుంది. బీఆర్ఎస్ పార్టీ బీ ఫారం మీద గెలిచి.. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి మారిన 10 మంది ఎమ్మెల్యేలపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు ఆ పార్టీకి చెందిన నాయకులు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. అయితే అనర్హు లుగా ప్రకటించే హక్కు స్పీకర్ కు మాత్రమే ఉందని హైకోర్టు నిర్ణయాన్ని స్పీకర్‌కు వదిలేసింది. అయితే స్పీకర్ ఈ విషయమై ఎలాంటి చర్యలు తీసుకోకపో వడంతో బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు అంద జేశారు. దీంతో న్యాయనిపుణులతో చర్చలు జరుపు తున్నారు. అదే క్రమంలో వారి సభ్యత్వాలు రద్దవుతా యని, రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ నమ్మకంగా చెబుతోంది. ఈ నేపథ్యంలో విచారణ కీలకంగా మారగా.. పార్టీ మారిన ఎమ్మెల్యేల భవిత వ్యం ఈ తీర్పుతో తేలుతుందా లేక కేసు మరోసారి వాయిదా పడుతుందా?అన్నదానిపై తెలంగాణ రాజ కీయాలు ఆధారపడి ఉన్నాయి.

# స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, మహా:** ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను అర్జీదారుల సమస్యల పై ప్రత్యేక చొరవ చూపి అధికారులు సత్వరమే పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికా రులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్ర మంలో జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చిన అర్జీదారుల నుంచి కలెక్టర్ స్వయంగా దరఖాస్తులు స్వీకరించారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..**

గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరిండలో వివిధ శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నా రు.నేటి ప్రజావాణి లో మొత్తం 86 దరకాస్తులు రాగా అందులో రెవెన్యూశాఖ కు సంభంధించినవి 33, వ్యయసాయశాఖ 7, డిఆర్డీఓ, జిడబ్ల్యూ ఎంసీ, ఎంజిఎం 5 చొప్పున, సంబంధిత శాఖల నుండి మిగిలిన వినతులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ కౌస ల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి,ఉమారాణి, అన్ని శాఖల అధికారులు తదితర లు పాల్గొన్నారు.



## మ్యూచువల్ ఫండ్స్, సిప్‌లలో ఇన్వెస్ట్ చేయడానికి జనాలు ఎందుకు ఆసక్తి చూపిస్తున్నారు?

**మహా:** భారతదేశంలో మ్యూచువల్ ఫండ్స్, సిప్‌లలో చాలా మంది పెట్టుబడి పెడుతున్నారు. చిన్న పెట్టుబడిదారులలోనే కాకుండా పెద్ద పెట్టుబడిదారులలో కూడా ముఖ్యమైన పెట్టుబడి ఆప్షన్స్‌గా ఇవి మారాయి. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ఇప్పుడు సర్వసాధారణం అయిపోయింది. సిప్ ద్వారా పెట్టుబడిదారులు చిన్న మొత్తంతో ప్రారంభించే అవకాశం పొందుతారు. ఇది దీర్ఘకాలంలో మంచి రాబడిని ఇస్తుంది. సిప్‌లో మార్కెట్ పెరిగినా లేదా పడిపోయినా దీర్ఘకాలంలో మంచి రాబడి వస్తుందనే నమ్మకంతో ఉంటారు చాలా మంది.

**మ్యూచువల్ ఫండ్స్**

మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారుల సంఖ్య నిరంతరం పెరుగుతోంది. మ్యూచువల్ ఫండ్లు దీర్ఘకాలంలో మంచి రాబడిని ఇవ్వగలవని పెట్టుబడిదారులు ఇప్పుడు అర్థం చేసుకుంటున్నారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, మొబైల్ యాప్‌ల ద్వారా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ఇప్పుడు చాలా ఈజీ అయిపోయింది. పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను మొబైల్ యాప్‌లు, వెబ్‌సైట్‌ల ద్వారా ట్రాక్ చేయవచ్చు. ఒకే క్లిక్‌తో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టవచ్చు.

## అమల్లోకి ఫాస్ట్‌ట్యాగ్ కొత్త నిబంధనలు



**మహా:** మీరు కూడా హైవేపై ప్రయాణించి ఫాస్ట్‌ట్యాగ్ ఉపయోగిస్తుంటే తప్పకుండా కొన్ని విషయాలు తెలుసుకోవాలి. ఎందుకంటే ఫిబ్రవరి 17 నుండి భారతదేశం అంతటా ఫాస్ట్‌ట్యాగ్ కొత్త నిబంధనలు అమలులోకి వచ్చాయి. ఇది డిజిటల్ టోల్ చెల్లింపులను సులభతరం చేయడం, మోసాన్ని అరికట్టడం, టోల్ ప్లాజాల వద్ద పొడవైన క్యూలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ), రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ (ఎంఓఆర్టీహెచ్) ఈ కొత్త నిబంధనలను అమలు చేశాయి. ఫాస్ట్‌ట్యాగ్ కొత్త రూల్‌లో ఎలాంటి మార్పులు జరిగాయో చూద్దాం..

**రెట్టింపు టోల్**

ఫాస్ట్‌ట్యాగ్‌లో తగినంత బ్యాలెన్స్ లేకుండా ఉంటే అది బ్లాక్‌లిస్టులోకి వెళ్తుంది. టోల్‌ప్లాజా రీడర్ వద్దకు చేరుకొనే ముందు 60 నిమిషాలు లేదా అంతకంటే ఎక్కువసేపు ఫాస్ట్‌ట్యాగ్ ఇన్‌యాక్టివ్‌లోనే ఉంటే.. కోడ్ 176 ఎర్రర్ చూపిస్తుంది. లావాదేవీ విఫలమవుతుంది. చెల్లించిన టోల్ తిరస్కరిస్తారు. అంతేకాకుండా మీరు టోల్ చెల్లించిన పది నిమిషాల్లోనూ ఇన్‌యాక్టివ్‌లోకి వెళ్లినా.. మళ్లీ లావాదేవీలు రిజెక్ట్ అవుతాయి. ఇలాంటి సందర్భాల్లో వాహన యజమాని రెట్టింపు టోల్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

## వివో వీ50 లాంచ్

### ఫొటోగ్రఫీ చేసేవారికి చాలా నచ్చేస్తుంది ఈ స్మార్ట్‌ఫోన్!



**మహా:** వివో వీ50ని లాంచ్ అయింది. వివో నుంచి వచ్చిన ఈ కొత్త ఫోన్లో 6000 ఎంఏహెచ్ భారీ బ్యాటరీ, ఆప్టికల్ ఇన్‌డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సార్, క్వాడ్ కర్వ్డ్ అమోఎల్‌ఈడీ డిస్‌ప్లే ఉన్నాయి. స్లిమ్ ఫోన్‌గా ఇది ఉంటుంది. వివో వీ50 స్మార్ట్‌ఫోన్‌లో జీఈఐఎస్ఎస్‌తో కూడిన కెమెరాలు ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లక్షణాలను సపోర్ట్ చేస్తుంది.

**ధరలు :** వివో వీ50 భారతదేశంలో మూడు మెమొరీ వేరియంట్లలో లాంచ్ అయింది. వివో వీ50 8 జీబీ ర్యామ్ ప్లస్ 128 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధరను రూ.34,999గా నిర్ణయించారు. 8 జీబీ ర్యామ్ ప్లస్ 256 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధరను రూ.36,999గానూ.. 12 జీబీ ర్యామ్ ప్లస్ 512 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధరను రూ.40,999గానూ నిర్ణయించారు. ఇప్పటికే ఈ ఫోన్ ప్రీ బుకింగ్స్ ప్రారంభమయ్యాయని, ఫిబ్రవరి 25, 2025 నుంచి సేల్ ప్రారంభమవుతుందని కంపెనీ తెలిపింది.



## మతిపోయే స్టైలిష్ డిజైన్‌తో కియా ఈవీ4 ఫస్ట్ లుక్ వచ్చేసింది

**మహా:** ప్రపంచంలో ఉన్న 'ఎలక్ట్రిక్' వార్‌ని కియా మోటార్స్ మరింత పెంచింది! ఫిబ్రవరి 27న కియా ఈవీ4ని సంస్థ ఆవిష్కరిస్తుండగా.. తాజాగా ఈ మోడల్ ఫస్ట్ లుక్‌ని రివీల్ చేసింది. ఈ లుక్‌ని చూసిన వారందరు వావ్ అంటున్నారు! కియా ఈవీ4 డిజైన్ అదిరిపోయింది. ఈ ఏడాది చివరి నాటికి ఈ కియా ఈవీ ఎలక్ట్రిక్ కారు ప్రొడక్షన్‌లోకి వెళ్లే అవకాశం ఉంది. 2026లో అంతర్జాతీయ మార్కెట్‌లో లాంచ్ కోసం సంస్థ ప్లాన్ చేస్తోంది. ఈ కియా ఈవీ4.. టెస్లా మోడల్ 3, ఎంజీ 4, వోక్స్‌వ్యాగన్ ఐడీ.4 వంటి మోడల్స్‌కి గట్టిపోటీనిస్తుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కియా ఈవీ4 ఫస్ట్ లుక్ వివరాలను ఇక్కడ చూసేయండి..

**కియా ఈవీ 4..**

2023లో మొదటిసారిగా ఈ ఈవీ4 కాన్సెప్ట్ వర్షన్‌ని కియా మోటార్స్ ప్రదర్శించింది. ఇప్పుడు విడుదలైన ఫస్ట్ లుక్.. రెండేళ్ల క్రితం వచ్చిన కాన్సెప్ట్ వర్షన్‌నే. లాంచ్ అయినప్పుడు ఈవీ4 రెండు బాడీ స్టైల్స్‌లో లభిస్తుందని తెలుస్తోంది. అంటే.. కియా ఈవీ4 అనేది ఎలక్ట్రిక్ సెడాన్‌గా, ఎలక్ట్రిక్ హ్యాచ్‌బాక్‌గా అందుబాటులోకి వస్తుంది. వీటి సైజులు కాస్త మారతాయి.

**కియా ఈవీ4: డిజైన్ ఎలిమెంట్స్..**

కార్ల తయారీ సంస్థ షేర్ చేసిన చిత్రాలు.. సెడాన్, హ్యాచ్ బ్యాక్ డిజైన్లను వెల్లడిస్తున్నాయి. ఈవీ9 వంటి కొత్త తరం ఎలక్ట్రిక్ కార్లలో ఇప్పటికే కనిపించిన కియా కొత్త డిజైన్ ఫిలాసఫీ వీటిల్లోనూ చూడవచ్చు. కియా గ్లోబల్ డిజైన్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, హెడ్ కరీం హబీబ్ మాట్లాడుతూ.. "ఈవీ4 సెడాన్ స్లీక్, లోనోస్, లాంగ్ టెయిల్ సిల్‌హౌయిట్‌ని కలిగి ఉంటుంది. ఈవీ4 హ్యాచ్‌బ్యాక్సురుకైన, బహుముఖ ఆల్ రౌండర్! విలక్షణమైనది, శుభ్రమైనది కూడా. ఇది ఎటువంటి పరిస్థితిలోనైనా రాణించడానికి తయారైంది," అని అన్నారు.

**కియా ఈవీ4: ఇంటీరియర్, బ్యాటరీ, రేంజ్..**

ఈ కియా ఈవీ4 బ్యాటరీపై సంస్థ ఎలాంటి వివరాలను వెల్లడించలేదు. ఇంటీరియర్ డిజైన్, ఫీచర్లకు సంబంధించిన వివరాలను కూడా గోప్యంగా ఉంచింది. కియా ఈజీఎంపీ ప్లాట్‌ఫామ్‌ని ఉపయోగించే ఈవీ 6తో ఈవి 4 తన మూలాలను పంచుకునే అవకాశం ఉంది. బ్యాటరీ, రంజ్ లేదా ఛార్జింగ్ సామర్థ్యం గురించి ఇంకా ఎటువంటి వివరాలు వెల్లడించలేదు. కియా ఈవీ4 ఇండియా లాంచ్, ధరపైనా క్లారిటీ రావాల్సి ఉంది. మరి లాంచ్ టైమ్‌లో వీటి గురించి సంస్థ ఏమైనా మాట్లాడుతుందో లేదో చూడాలి.





## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



### సీఈసీ ఎంపిక కోసం ప్రధాని అధ్యక్షతన ఉన్నతస్థాయి భేటీ

## వాయిదా వేయాలని కాంగ్రెస్ డిమాండ్



**మహా:** కొత్త ఎన్నికల ప్రధాన అధికారి ఎంపిక కోసం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం జరుగుతున్నది. ఈ సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ప్రస్తుత ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్ పదవీకాలం మంగళవారంతో ముగియనున్న విషయం తెలిసిందే. అయితే, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎంపిక వాయిదా వేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ నేతలు అభిషేక్ సింఘ్వి, అజయ్ మాకెన్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఈసీ నియామకం అంశంపై సుప్రీంకోర్టులో ఈ నెల 19న విచారణ జరుగుతుందని.. ఈ క్రమంలో భేటీని వాయిదా వేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. వాస్తవానికి గతేడాది నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సీఈసీ, ఈసీల నియామకానికి కొత్త చట్టం పార్లమెంట్‌లో తీసుకువచ్చి ఆమోదించింది. ప్రధాన ఎన్నికల అధికారి, ఎన్నికల కమిషనర్ల నియామక ప్యానెల్‌లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సైతం సభ్యుడిగా ఉండగా.. ఆయన స్థానంలో కేంద్ర న్యాయశాఖ మంత్రికి అవకాశం కల్పిస్తూ చట్టాన్ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ కాంగ్రెస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.



## మహా కుంభమేళాలో మళ్లీ అగ్నిప్రమాదం

### నెల రోజులలో ఏడోసారి

**మహా:** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళా లో మళ్లీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదం తీవ్ర భయాందోళనలు సృష్టించింది. మహాకుంభ్ ప్రాంతంలోని పలుచోట్ల మంటలు చెలరేగాయి. సెక్టార్ 18, 19 మధ్య ఉన్న అనేక మండపాలు మంటల్లో చిక్కుకున్నాయి. అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణమని అధికారులు చెబుతున్నారు. మంటలను పూర్తిగా అదుపు చేశామని తెలిపారు. కల్పవాసీలు ఖాళీ చేసిన కొన్ని పాత గుడారాలలో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. సెక్టార్ 19లోని మోరి మార్గ్‌లో మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో రంగంలోకి దిగారు. ముందుగా అక్కడి నుంచి జనాలను క్షేమంగా తరలించారు. అయితే అప్పటికే అయోధ్య ధామ్‌లోని లవకుశ్ ఆశ్రమం పూర్తిగా కాలి బూడిదైపోయింది. సాయంత్రం 5.45 గంటలకు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఫైర్ సిబ్బంది వచ్చేటప్పటికే రెండు టెంట్లు కాలిపోయాయి. ఈ మంటల్లో భద్రతా సిబ్బందికి అవసరమైన వస్తువులు కూడా కాలిపోయాయి. సెక్టార్ 18లోని హరిశ్చంద్ర మార్గ్‌లో ఉన్న గణేష్‌ధామ్ ఉజ్జయిని ఆశ్రమం బాబా త్రిలోచన్ దాస్‌లో ఖాళీగా ఉన్న టెంట్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. కానీ అప్పటికే రెండు టెంట్లు కాలిపోయాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగానే పోలీస్ క్యాంప్‌లో అగ్ని ప్రమాదం జరిగిందని చీఫ్ ఫైర్ ఆఫీసర్ ప్రమోద్ కుమార్ శర్మ తెలిపారు. సాధువు శిబిరంలో అగ్ని ప్రమాదానికి కారణం తెలియరాలేదని చెప్పారు.

## నిషేధిత చైనా డ్రోన్ ఎగరేసినరాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, మహా:** కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని మరో వివాదం చుట్టుముట్టింది. నిషేధిత చైనా డ్రోన్‌ను ఆయన ఎగురవేశారు. ఇలాంటి టెక్నాలజీ దేశంలో లేదని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయనపై విమర్శలు వెల్లువెత్తాయి. రాహుల్ గాంధీ శనివారం ఎక్స్‌లో ఒక వీడియో పోస్ట్ చేశారు. 2022లో భారత్ నిషేధించిన చైనాలోని షెన్‌జెన్‌కు చెందిన డీజేపీ టెక్నాలజీ కంపెనీ తయారు చేసిన డ్రోన్ ఎగురవేశారు. ఆ తర్వాత డ్రోన్స్ అండ్ వార్స్ గురించి ఆయన మాట్లాడారు. కాగా, డ్రోన్‌లను తయారు చేయడానికి దేశానికి బలమైన ఉత్పత్తి స్థావరం అవసరమని రాహుల్ గాంధీ తెలిపారు. ఉత్తి మాటలు కాదంటూ ప్రధాని మోదీపై మండిపడ్డారు. 'డ్రోన్‌లు కేవలం ఒక సాంకేతికత కాదు, అవి బలమైన పారిశ్రామిక వ్యవస్థ ద్వారా ఉత్పత్తి అయిన ఆవిష్కరణలు. దురదృష్టవశాత్తు దీనిని గ్రహించడంలో ప్రధాని మోదీ విఫలమయ్యారు. ఆయన ఏఐపై 'టెలిప్రాంప్టర్' ప్రసంగాలు చేస్తున్నారు. మన పోటీదారులు కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను నేర్చుకుంటున్నారు. భారతదేశానికి బలమైన ఉత్పత్తి స్థావరం అవసరం, ఉట్టి మాటలు కాదు' అని విమర్శించారు. డ్రోన్ల భాగాలు దేశంలో తయారు కావడం లేదని, ఆప్టిక్స్ గురించి కూడా తయారుదారులకు అవగాహన లేదని ఆరోపించారు. మరోవైపు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను డ్రోన్ ఫెడరేషన్ ఇండియా అధ్యక్షుడు స్మిత్ షా ఖండించారు. భారత డ్రోన్ పరిశ్రమను అవమానించేలా నిషేధిత చైనీస్ డ్రోన్‌ను గర్వంగా ప్రదర్శించడాన్ని విమర్శించారు. డ్రోన్ సాంకేతికపై రాహుల్ గాంధీ వాదనలను కూడా తోసిపుచ్చారు. ప్రస్తుతం దేశంలో వివిధ రకాల డ్రోన్‌లను తయారు చేసే 400కు పైగా కంపెనీలు ఉన్నాయని తెలిపారు. కాగా, బీజేపీ కూడా రాహుల్ గాంధీపై మండిపడింది. 'ఇది మరో బుద్ధిహీనమైన, తప్పుడు సమాచారం. పూర్తిగా తప్పుదారి పట్టించే వీడియో' అని బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియా ఎక్స్ పోస్ట్‌లో విమర్శించారు. నిషేధిత డ్రోన్‌ను రాహుల్ గాంధీ ప్రదర్శించడాన్ని ఆయన తప్పుపట్టారు. ఆయనకు నిబంధనలు పట్టవా? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఎప్పుడూ కూడా చైనాను సమర్థిస్తారని ఆరోపించారు. భారతీయ స్టార్టప్‌లు చాలా అధునాతనమైన డ్రోన్లు తయారు చేస్తున్నాయని కౌంటర్ ఇచ్చారు.

## ఢిల్లీ బీజేపీలో ప్రభుత్వాన్ని నడిపే సత్తా ఎవరికీ లేదు : ఆపద్ధర్మ సీఎం అతిషి



**మహా:** ఢిల్లీ లో ఈ నెల 8న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. బీజేపీ ఘన విజయం సాధించింది. అయితే ఫలితాలు వెలువడి 10 రోజులు అవుతున్నా బీజేపీ అక్కడ ఇంకా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. కనీసం ముఖ్యమంత్రిగా ఎవరిని ఎంపిక చేస్తారనే విషయాన్ని కూడా ఆ పార్టీ ఇంకా ప్రకటించలేదు. దీనిపై ఆప్ తీవ్ర విమర్శలు చేస్తోంది. ఢిల్లీ బీజేపీలో ఎవరికీ ప్రభుత్వాన్ని నడిపే సత్తా లేకపోవడం వల్లనే ప్రభుత్వ ఏర్పాటులో తాత్సారం జరుగుతున్నదని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి అతిషి ఎద్దేవా చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకుగాను 48 స్థానాల్లో బీజేపీ గెలిచింది. వరుసగా రెండు పర్యాయాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఆప్ ఈ ఎన్నికల్లో కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. అయితే బీజేపీ ఇంకా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇదిలావుంటే ఈ నెల 19 లేదా 20న ఢిల్లీలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.



### అయోధ్య బాల రామయ్య ఆలయానికి

## భారీగా ఆదాయం..!

**మహా:** యోధ్య బాల రామయ్య ఆలయానికి భారీగా ఆదాయం సమకూరుతున్నది. వార్షిక ఆదాయం పరంగా దేశంలో మూడో పెద్ద ఆలయంగా నిలిచింది. ఆలయంలో రామ్‌లల్లా విగ్రహాన్ని ప్రతిష్టించిన నాటి నుంచి 13కోట్లమందికిపైగా భక్తులు, పర్యాటకులు అయోధ్యను దర్శించుకున్నారు. ఈ క్రమంలో ఆలయ వార్షిక ఆదాయం రూ.700కోట్లు దాటింది. వార్షిక ఆదాయం పరంగా రామ మందిరం స్వర్ణ దేవాలయం, శ్రీమాతా వైష్ణోదేవి, షిర్డీసాయిబాబా ఆలయాలను వెనక్కి నెట్టింది. ఉత్తరప్రదేశ్ ఆర్థిక వ్యవస్థతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి అయోధ్య రామయ్య ఆలయం గణనీయంగా దోహదపడుతున్నది.

## అయోధ్యలో వీఐపీ దర్శనం కల్పిస్తానని రూ.1.80లక్షలు లూటీ.. కేసు నమోదు



**మహా:** అయోధ్య బాల రామయ్య ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. ఇదే అదునుగా పలువురు అక్రమార్కులు దర్శనాల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారు. వీఐపీ దర్శనం కల్పిస్తామని చెప్పి ఓ కుటుంబానికి రూ.1.80లక్షలు టోకరా వేశాడో మోసగాడు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మహారాష్ట్రలోని థానేలోని దీన్ దయాళ్ నగర్‌కు చెందిన కవితా శెట్టి అయోధ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. సురేశ్ ఆచార్య అనే తనను కార్యాలయంలో కలిసేందుకు వచ్చాడని.. అతను తన కల్లి కస్తూరి శెట్టిని కలిసి.. ఆమెను అయోధ్య యాత్రకు ఆహ్వానించినట్లుగా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను కర్ణాటక డిప్యూటీ స్పీకర్ దగ్గర ఉంటానని.. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్నేహితుడని.. అయోధ్యలో దర్శనం కోసం వీఐపీ పాస్ ఇప్పిస్తానని నమ్మబలికాడు. దాని కోసం రూ.1.80లక్షలు తీసుకున్నాడు. అయోధ్యకు చేరిన తర్వాత అతని వద్ద ఎలాంటి పాస్ లేదని తేలిందని.. మోసగాడిగా గుర్తించారు. తండ్రి సురేష్ డబ్బు గురించి అడిగితే.. బెదిరింపులకు పాల్పడ్డాడని.. డ్రైవర్ అంకిత్‌ను సైతం బెదిరించినట్లుగా పేర్కొన్నారు. ఈ మేరకు అయోధ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిని కర్ణాటకలోని బెంగళూరు వాసిగా గుర్తించామని.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొత్వాల్ మనోజ్ శర్మ తెలిపారు.

## పది లక్షల విలువైన 400 పావురాలు చోరీ



**లక్నో, మహా:** పది లక్షలకుపైగా విలువైన 400 పావురాలు చోరీ అయ్యాయి. దీంతో వాటిని పెంచి అమ్మే వ్యక్తి కంగుతిన్నాడు. ఖాళీగా ఉన్న పావురాల బోనులు చూసి షాకయ్యాడు. దొంగలు ఎలాంటి శబ్దం చేయకుండా వందల పావురాలను దొంగిలించడంపై ఆశ్చర్యపోయాడు. పోలీసులకు అతడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లిసాడి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి 20 ఏళ్లుగా ఇంటి మేడపై పావురాలు పెంచి వాటిని అమ్ముతున్నాడు.

# మాస్ అవతారంలో శివకార్తికేయన్..

## గూస్ బంప్స్ తెప్పిస్తోన్న మదరాసి టీజర్.. చూశారా..?



గతేడాది అమరన్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాడు కోలీవుడ్ హీరో శివకార్తికేయన్. డైరెక్టర్ రాజ్ కుమార్ పెరియస్వామి తెరకెక్కించిన ఈసినిమాలో సాయి పల్లవి కథానాయికగా నటించిన సంగతి తెలిసిందే. దీపావళీ కానుకగా వచ్చిన ఈ మూవీ భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత తన నెక్ట్స్ ప్రాజెక్ట్ చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు. శివకార్తికేయన్, ఎ.ఆర్. మురుగదాస్ కాంబినేషన్‌లో వస్తున్న హైఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మదరాసి'. శివకార్తికేయన్ 'అమరన్'తో తన కెరీర్‌లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌ను అందించారు. కెరీర్‌లో అత్యున్నత స్థాయిలో ఉన్న దర్శకుడు మురుగదాస్ ఈ సంవత్సరం రెండు మేజర్ ఫిలిమ్స్ అందించబోతున్నారు. శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మిస్తున్న ఈ చిత్రం విజువల్ వండర్ గా అద్భుత స్థాయిలో రూపొందుతోంది. ఈరోజు, శివకార్తికేయన్ పుట్టినరోజు సందర్భంగా, ఈ ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్టైనర్ నుండి యాక్షన్‌ప్యాక్డ్ గ్లింప్స్ తో ఈ చిత్రం టైటిల్ 'మదరాసి'ని రివిల్ చేశారు మేకర్స్. శివకార్తికేయన్ పూర్తిగా పవర్‌ప్యాక్డ్ అవతార్‌లో కనిపించారు. ఈ గ్లింప్స్ సినిమాలోని ఇతర కీలక పాత్రలను కూడ పరిచయం చేస్తుంది. టైటిల్ గ్లింప్స్‌లో సినిమాటోగ్రాఫర్ సుదీప్ ఎలామోన్ హైక్లాస్ విజువల్స్ ఆకట్టుకున్నాయి, రాక్‌స్టార్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ తన ఎలక్ట్రిఫైయింగ్ స్కోర్‌తో విజువల్స్‌ను ఎలివేట్ చేశాడు. తన ఇంటన్సీవ్ నెరేటివ్ గ్రిప్పింగ్ స్టోరీ టెల్లింగ్ తో ఆకట్టుకునే ఎఆర్ మురుగదాస్ మదరాసితో సరికొత్త ఎక్సయిటింగ్ యాక్షన్‌ప్యాక్డ్ కథను చూపించబోతున్నారని గ్లింప్స్ ప్రామిస్ చేస్తోంది. హీరోయిన్ రుక్మిణి వసంత్‌కు ఇది మొదటి బిగ్గెస్ట్ ప్రాజెక్ట్, విద్యుత్ జామ్వాల్, బిజు మీనన్, షబీర్, విక్రాంత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, అరుణ్ వెంజరమూడు ఆర్ట్ డైరెక్టర్. యాక్షన్ కొరియోగ్రఫీని కెవిన్ మాస్టర్, దిలీప్ మాస్టర్ పర్యవేక్షిస్తారు. టైటిల్ రివీల్, గ్లింప్స్ ఈ హైప్రొఫైల్ ప్రాజెక్ట్ కోసం ఎక్సయిట్మెంట్ పెంచాయి.



# తెలుగు హీరో ఇబ్బంది పెట్టారు

శ్వేతా బసు ప్రసాద్.. తెలుగు సినీప్రియులకు పరిచయం అవసరంలేని పేరు. తొలి చిత్రంతోనే ఇండస్ట్రీలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారింది. యంగ్ హీరో వరుణ్ సందేశ్ నటించి కొత్త బంగారు లోకం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతో శ్వేతా బసు ప్రసాద్ పేరు ఇండస్ట్రీలో మారుమోగింది. అందం, చూడచక్కని రూపంతో కట్టిపడేసిన ఈ ముద్దుగుమ్మకు ఆ తర్వాత ఇండస్ట్రీలో ఆఫర్స్ వచ్చినప్పటికీ అంతగా క్రేజ్ రాలేదు. సినిమాల ఎంపికలో తప్పటడుగులు వేసి వరుస ఫ్లాపులు ఖాతాలో వేసుకుంది. కెరీర్ మంచి ఫాంలో కొనసాగాల్సిన సమయంలో ఊహించని వివాదాల్లో చిక్కుకుని ఇండస్ట్రీకి దూరమయ్యింది. జీనియస్ సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. ఆ తర్వాత హైదారాబాద్ లో ఓ హోటల్లో ఆమెను పోలీసులు అరెస్ట్ చేశారు. దాదాపు ఏడేళ్ల పాటు సినిమాలకు దూరమైన ఇప్పుడిప్పుడే రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమయ్యింది. ఇటీవలే శ్వేతా బసు ప్రసాద్ ఊప్స్ అబ్ క్యా అనే వెబ్ సిరీస్ లో నటించింది. ఫిబ్రవరి 20న ఈ సిరీస్ జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది. ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్వేతా బసు ప్రసాద్.. తాజాగా తెలుగు సినిమా హీరో గురించి షాకింగ్ కామెంట్స్ చేసింది. తెలుగు సినిమా సెట్ లో ఆమె వేధింపులకు గురైనట్లు చెప్పుకొచ్చింది. ఎన్నో ఏళ్లుగా సినిమాల్లో నటిస్తున్నానని.. కెరీర్ పరంగానే బాగానే ఉందని తెలిపింది. కానీ తెలుగు సినిమా హీరోతో సినిమా చేస్తున్న సమయంలో ఎంతో ఇబ్బందిపడినట్లు చెప్పుకొచ్చింది. అతడి హైట్ ఆరు అడుగులు అని.. ఆమె హైట్ 5.2 అడుగులు ఉండడంతో ప్రతి ఒక్కరు ఎగతాళి చేశారని తెలిపింది. ఆ తర్వాత హీరో సైతం తన హైట్ గురించి ప్రస్తావిస్తూ ఎగతాళి చేశాడని చెప్పుకొచ్చింది. అతడు తెలుగు హీరో అయినప్పటికీ తెలుగు మాత్రం సరిగ్గా మాట్లాడలేదని.. అతడి భాష గురించి పట్టించుకోకుండా.. తన హైట్ గురించి కామెంట్స్ చేసినప్పుడు బాధ అనిపించిందని చెప్పుకొచ్చింది. అయితే ఏ సినిమా సమయంలో ఈ వివాదం జరిగిందనే విషయాన్ని చెప్పలేదు. తెలుగలో రైడ్, కాస్కో, కలవర్ కింగ్, ప్రియుడు, జీనియస్ వంటి చిత్రాల్లో నటించింది. 2016లో చివరగా విజేత చిత్రంలో నటించింది.



# టాలీవుడ్‌లో కొత్త భామ హవా..

## రెండో సినిమానే పాన్ ఇండియా హీరోతో

టాలీవుడ్ ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. అలా టాలీవుడ్ కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ఇప్పుడు కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు విష్ణు హీరోగా నటిస్తున్న కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలలో తన కెరీర్ ను ప్రారంభించింది.ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.

## క్రీడా వార్తలు SPORTS NEWS

# కౌంటీ క్లబ్‌తో ఒప్పందం

## రెండేళ్లు కౌంటీ చాంపియన్‌షిప్‌లో ఆడనున్న కేన్ మామా..!



న్యూజిలాండ్ మాజీ కెప్టెన్, స్టార్ బ్యాట్స్‌మన్ కేన్ విలియమ్సన్ ఇంగ్లాండ్ దేశీయ లీగ్‌లో ఆడనున్నడు. మిడిల్ సెక్స్ క్రికెట్‌తో రెండేళ్ల ఒప్పందంపై సంతకం చేశాడు. టీ20 బ్లాస్ట్, కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఆడనున్నాడు. ఈ సంవత్సరం ది హండ్రెడ్‌లో విలియమ్సన్ లండన్ స్పిరిట్‌కు నాయకత్వం వహించనున్నాడు. గొప్ప బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా పేరున్న విలియమ్సన్ గతంలో గ్లౌసెస్టర్‌షైర్ **(2011-2012)**, యార్క్‌షైర్ **(2013-2018)** తరపున ఆడాడు. మిడిల్ సెక్స్ 14 టీ20 బ్లాస్ట్ గ్రూప్ మ్యాచ్‌లలో కనీసం పది, సీజన్ రెండవ భాగంలో కనీసం ఐదు కౌంటీ ఛాంపియన్‌షిప్ మ్యాచులకు అందుబాటులో ఉంటాడు. విలియమ్సన్ మాట్లాడుతూ తాను గతంలో కౌంటీ క్రికెట్ ఆడానని.. ఇటీవల ఎక్కువగా ఆడలేదని చెప్పాడు. మిడిల్ సెక్స్‌తో ఒప్పందం నిజంగా ఉత్తేజకరమైన అవకాశంగా పేర్కొన్నాడు. విలియమ్సన్ న్యూజిలాండ్ తరపున అన్ని ఫార్మాట్లలో 47 సెంచరీలతో సహా 18వేల పరుగులు చేశాడు. టెస్టుల్లో సగటు 54.88, వన్డేల్లో 49.65 ఉండగా. టీ20ల్లో 33.44గా ఉన్నది. ప్రస్తుతం ఫిబ్రవరి 19న మొదలయ్యే చాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనేందుకు పాక్ చేరిన న్యూజిలాండ్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు.

# చాంపియన్స్ ట్రోఫీ కోసం..

## పాకిస్థాన్‌కు చేరుకున్న ఆస్ట్రేలియా జట్టు



ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు సోమవారం పాకిస్థాన్‌లోని లాహోర్‌కు చేరుకుంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పీసీబీ తెలిపింది. రెండు బృందాలుగా ఆసిస్ టీమ్ పాక్ చేరుకుంది. ఐసీసీ ఈవెంట్‌లో బుధవారం కరాచీలో ఆతిథ్య పాకిస్థాన్, న్యూజిలాండ్ మధ్య మ్యాచ్‌తో మొదలవనున్నది. ఆస్ట్రేలియా తొలి మ్యాచ్‌లో ఫిబ్రవరి 22న గడాఫీ స్టేడియంలో ఇంగ్లాండ్‌తో తలపడనున్నది. చాంపియన్స్ ట్రోఫీలో భారత్, పాకిస్థాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ గ్రూప్ ఏలో ఉండగా.. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్ గ్రూప్‌బీలో ఉన్నాయి. శ్రీలంకతో రెండు మ్యాచుల వన్డే సిరీస్ తర్వాత ఆస్ట్రేలియా జట్టు నేరుగా పాక్‌కు చేరుకుంది. రెండు వన్డేల్లోనూ ఆస్ట్రేలియాపై శ్రీలంక ఘన విజయం సాధించింది. చాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియా తొలి మ్యాచ్‌ను ఇంగ్లాండ్‌తో ఆ తర్వాత.. ఫిబ్రవరి 25న రావల్పిండి క్రికెట్ స్టేడియంలో దక్షిణాఫ్రికాతో రెండో మ్యాచ్ ఆడుతుంది. 28న గడాఫీ స్టేడియంలో ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడుతుంది.

**ఆస్ట్రేలియా జట్టు:**
స్టీవ్ స్మిత్ (కెప్టెన్), సీన్ అబాట్, అలెక్స్ కారీ, బెన్ ద్వార్షిస్, నాథన్ ఎల్లిస్, జేక్ ఫ్రేజర్‌మెక్‌గుర్క్, ఆరోన్ హార్డీ, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, స్పెన్సర్ జాన్సన్, మార్నస్ లాబుస్‌చగ్నే, గ్లెన్ మాక్స్‌వెల్, తన్వీర్ సంఘు, మాథ్యూ షార్ట్, ఆడమ్ జంపా.

# చాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియాకు షాక్..!

## ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడ్డ స్టార్ క్రికెటర్..!



ఐసీసీ చాంపియన్ ట్రోఫీ పాకిస్థాన్‌లో ఈ నెల 19 నుంచి మొదలుకానున్నది. టీమిండియా తన మ్యాచులన్నీ దుబాయి వేదికగా ఆడనున్నది. చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా తొలి మ్యాచ్‌ను 20న బంగ్లాదేశ్‌తో ఆడనున్నది. మెగా ఈవెంట్‌కు ముందు టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడ్డాడు. మోకాలి గాయంతో బాధపడుతున్నాడు. ప్రాక్టీస్ సెషన్‌లో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా వేసిన బంతిని పంత్ భారీ షాట్ ఆడేందుకు యత్నించాడు. అయితే, బంతిని ఎడమ మోకాలిని తాగింది. దాంతో పంత్ నొప్పితో విలవిలలాడిపోయాడు. వెంటనే ఫిజియో కమలేష్ జైన్ ప్రాథమిక చికిత్స అందించాడు. ఆ తర్వాత గాయం పరిస్థితిని అంచనా వేసేందుకు నెట్స్ నుంచి బయటకు తీసుకువచ్చారు. మొదటల్లో కాస్త నొప్పి ఎక్కువగానే ఉన్నా.. గాయం అంత తీవ్రంగా ఏమీ లేదని తెలుస్తుంది. కొద్దిసేపటి తర్వాత మళ్లీ పంత్ ప్యాడ్స్ ధరించి ప్రాక్టీస్ కోసం నెట్స్‌లో చేరాడు. డ్రెస్సింగ్ రూమ్ నుంచి నెట్స్‌కు చేరుకొని.. అక్షర్ పటేల్‌తో సరదాగా కనిపించాడు. పంత్ తొలిసారిగా చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా తరపున బరిలోకి దిగబోతున్నాడు. చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా మ్యాచులన్నీ దుబాయి ఇంటర్నేషనల్ స్టేడియంలో ఆడుతుంది. 20న బంగ్లాదేశ్‌తో తొలి మ్యాచ్ ఆడుతుంది. 23న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతుంది. ఆ తర్వాత న్యూజిలాండ్‌తో ఆడుతుంది. గ్రూప్‌ఏ, గ్రూప్‌బీలో అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు సెమీస్‌కు వెళ్తాయి. ఇదిలా ఉండగా టీమిండియా ఇప్పటి వరకు రెండుసార్లు చాంపియన్స్ ట్రోఫీని గెలిచింది. 2002లో శ్రీలంకతో సంయుక్త విజేతగా నిలిచింది. 2013లో భారత దేశం ఐదు పరుగుల తేడాతో ఆతిథ్య ఇంగ్లాండ్‌ను ఓడించింది. ఇదిలా ఉండగా.. చాంపియన్స్ ట్రోఫీ కోసం దుబాయి చేరిన ఆటగాళ్లు ప్రాక్టీస్ ప్రారంభించారు. కటక్‌లో ఇంగ్లాండ్‌పై సెంచరీ చేసిన కెప్టెన్ రోహిత్, చివరి మ్యాచ్‌లో అర్ధ సెంచరీతో రాణించిన విరాట్ కోహ్లీ మంచి మూడ్‌లో కనిపించారు. బ్యాట్స్‌మెన్ నెట్ ప్రాక్టీస్ సమయంలో హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, పంత్‌తో ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ ప్రాక్టీస్ చేయించాడు.

# కొత్త వివాదానికి తెరలేపిన పాకిస్థాన్..

# కనిపించని భారత్ జెండా..!



ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఈ నెల 19న మొదలుకానున్నది. పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వబోతున్నది. ప్రారంభ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో ఆతిథ్య పాకిస్థాన్ తలపడనున్నది. అయితే, భారత్ జట్టు మ్యాచులన్నీ దుబాయిలో ఆడుంది. ఐసీసీ ఈవెంట్ హైబ్రిడ్ మోడల్‌లో జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ వెంట్‌కు ముందు పాకిస్థాన్ కొత్త వివాదానికి తెరలేపింది. అయితే, ఐసీసీ నిబంధనల ప్రకారం ఏదైనా టోర్నీ జరుగుతున్న సమయంలో.. టోర్నీలో పాల్గొనే జట్లకు సంబంధించిన జెండాలను ఎగుర వేయాల్సి ఉంటుంది. చాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా కరాచీ స్టేడియంలో భారత జెండాను పాకిస్థాన్ ఎగుర వేయలేదు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పలువురు పాక్ చర్యలపై మండిపడుతున్నారు. కరాచీ స్టేడియంలో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ ఇంగ్లాండ్ జట్ల మ్యాచ్‌లు జరుగనున్నాయి. టోర్నీలో పాల్గొంటున్న ఏడు దేశాల జెండాలను కరాచీ స్టేడియంపై కనిపించాయి. ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్ మ్యాచ్‌లు కరాచీ స్టేడియంలో షెడ్యూల్ చేయలేదు. అయినా.. ఆ రెండు దేశాల జెండాలను మాత్రం ఎగుర వేశారు. వాస్తవానికి భద్రతా కారణాలను చూపుతూ భారత జట్టు చాంపియన్స్ ట్రోఫీ కోసం పాక్‌కు వెళ్లేందుకు నిరాకరించింది. దాంతో ఐసీసీ టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు పాకిస్థాన్‌ను ఒప్పించింది. భారత్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే.. దుబాయిలోనే ఫైనల్ జరుగుతుంది. లేకపోతే పాక్‌లో జరుగుతుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com